





# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

మంగళవారం 21 ఏప్రిల్ 2026 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8


## బీజేపీకి లొంగిపోయిన అన్నాడీఎంకే

- తమిళనాడును పాలించాలనే ఉద్దేశంతో ఆర్ఎస్ఎస్
- అవినీతి కారణంగా ఏఐఏడీఎంకే బీజేపీకి లొంగిపోయింది
- తమిళ సంస్కృతి, భాషను కాపాడేందుకు డీఎంకే
- కాంగ్రెస్ కట్టుబడి ఉన్నాయని వ్యాఖ్య
- మణిపూర్ ఉద్రిక్తతలపై కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు



2

## 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు భారత్

- కొరియా మధ్య వాణిజ్యం : మోదీ
- భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలకు ప్రజాస్వామ్య విలువలే పునాదని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి
- "భారత్-కొరియా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 27 బిలియన్ డాలర్లకు చేరుకుంది
- 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచే దిశగా ఈరోజు మేము పలు కీలక నిర్ణయాలు తీసుకున్నాం.



2

# మళ్లీ వచ్చేది 100 శాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే



- రైతాంగం ఆగమాగమైపోయి చెట్టుకొకలు పుట్టుకొకరు అయిపోయారు
- కొన్ని పార్టీలు చేసే పని చూస్తే బాధ కలిగేది
- మహబూబ్‌నగర్ జిల్లాలో నూటికి 90 మంది యువకులు వలస
- బతుకాలంటే బతుకపోవాలే.
- తెలంగాణ రాకముందు ఎంత భయంకరమైన బాధలుండే.. ఎంత కష్టముండే.
- తెలంగాణ అగమ్యగోచరంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉంది
- చంద్రబాబు నాడు కరెంట్ ఛార్జీలు పెంచితే నేను ఉత్తరం రాశా
- తెలంగాణా ఉద్యమం చేస్తానని హెచ్చరించా.
- 40 ఏళ్ల నుంచి జీవన్‌రెడ్డితో తనకు మంచి స్నేహం ఉంది

జగిత్యాల

మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గుండె ధైర్యమున్న నేత అని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. జగిత్యాల జిల్లాలో సోమవారం నిర్వహించిన 'బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రకటించారు కేసీఆర్. అనంతరం కేసీఆర్ ప్రసంగిస్తూ.. 40 ఏళ్ల నుంచి జీవన్‌రెడ్డితో తనకు మంచి స్నేహం ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే జీవన్‌రెడ్డి పార్టీలోకి వచ్చారని తెలిపారు. భిన్న రాజకీయ సిద్ధాంతాలతో వేర్వేరు పార్టీల్లో పనిచేశామని చెప్పారు. జగిత్యాల ప్రాంతం కోసం జీవన్‌రెడ్డి ప్రాణం పెట్టి పనిచేశారని తెలిపారు. ఎమ్మెల్యేగా మంత్రిగా చిత్తశద్ధితో పనిచేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కోసం జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కోసమే జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారని చెప్పారు. తన ప్రాంత అభివృద్ధి కోసం జీవన్‌రెడ్డి ఏదైనా చేస్తారని తెలిపారు. 'ఇవాళ తెలంగాణ అగమ్యగోచరంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. వినయ్ భాస్కర్ - మిగతా3లో



## రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాల బీభత్సం

- చేతికొచ్చిన పంటలు నేలమట్టం
- నిజామాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం
- వాన ధాటికి నేలవాలిన వరి, మొక్కజొన్న పంటలు
- పలు మార్కెట్లలో వరదకు కొట్టుకుపోయిన ధాన్యం
- తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వేడుకుంటున్న రైతులు

హైదరాబాద్

రాష్ట్రంలో అకాల వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో ఈదురు గాలులు, వడగండ్ల వానతో కూడిన వర్షానికి పంట నేలవాలింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్మకానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి - మిగతా3లో



## వచ్చే 4,5 రోజులు నిప్పుల కొలిమే

- ఆ రాష్ట్రాల్లో తీవ్ర వడగాలులు: ఐఎండీ హెచ్చరిక
- ఏప్రిల్ 25 వరకు దేశంలో తీవ్ర వడగాల్పులు
- ఆ రాష్ట్రాల్లో మాత్రం వడగళ్ల వానలు!

2



## రాజస్థాన్‌లోని రిఫైనరీ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం

- ప్రధాని మోదీ మంగళవారం ప్రారంభించాల్సిన రిఫైనరీ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం
- ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారుల వెల్లడి

2



## అమెరికాతో రెండో విడత చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు

- దౌత్య మార్గాన్ని అనుసరిస్తున్నామని చెబుతూనే అమెరికా ద్వంద్వ వైఖరితో వ్యవహరిస్తోంది
- కాల్పుల విరమణ ఒప్పందం ప్రారంభం నుంచే అమెరికా నుంచి తమకు వ్యతిరేకత ఫిర్యాదులు ఎదురయ్యాయి : ఇరాన్ విదేశాంగ ప్రతినిధి

వివరాలు 2లో..

## మే చివరి నాటికి బ్యారేజీల మరమ్మతులు పూర్తి కావాల్సిందే!



- బోర్డ తవ్వకంపైనే కీలక సమాచారం
- మే నెలాఖరుకు పూర్తి చేయాలని సర్కారు లక్ష్యం
- రోటర్ బైప్ డ్రిల్లింగ్ విధానంలో తవ్వకాలు చేపట్టిన ఇంజినీర్లు
- వానాకాలంలో పునరావాస డిజైన్లు
- వేగంగా పరీక్షలు పూర్తి చేయాలని సీఎం ఆదేశం

2



## ఢిల్లీకి హరీశ్‌రావు బృందం.. కాళేశ్వరం కమిషన్‌పై న్యాయపరమైన చర్చలు

- కాళేశ్వరంపై ఎల్లుండి తెలంగాణ హైకోర్టులో తీర్పు రానుంది.
- పార్టీ ఫిరాయింపుల కేసు, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై బీఆర్ఎస్ త్రిసభ్య బృందం చర్చించనుంది.

2

# సీబీఐ విచారణకు అప్పగించాం

- గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- ప్రొఫెసర్.కోదండరామ్, అజారుద్దీన్ పేర్లు ఆమోదించాలని విజ్ఞప్తి
- గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలసిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఇద్దరు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లు ఆమోదించాలని కోరిన సీఎం
- ఏ సభలో సభ్యుడు కానప్పటికీ మంత్రిగా కొనసాగుతున్న అజారుద్దీన్
- ఆయన మంత్రి పదవి చేపట్టి ఈ నెలాఖరుకు ఆరు నెలలు పూర్తి కానుంది.

2



హైదరాబాద్

పెండింగ్‌లో ఉన్న ఇద్దరు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లు ఆమోదించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లాను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రొఫెసర్.కోదండరామ్, అజారుద్దీన్ పేర్లు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. ఏ సభలో సభ్యుడు కానప్పటికీ మంత్రిగా అజారుద్దీన్ కొనసాగుతున్నారు. ఆయన మంత్రి పదవి చేపట్టి ఈ నెలాఖరుకు ఆరు నెలలు పూర్తి కానుంది. 6 మాసాల్లోపు ఏదో ఒక సభలో సభ్యుడిగా ఉండాల్సిన అవసరం ఉంది. గవర్నర్ ఆమోదించకపోతే ఈ నెల 30 తర్వాత అజారుద్దీన్ పదవి కోల్పోయే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే గవర్నర్‌ను సీఎం కలిసినట్లుగా తెలిసింది. - మిగతా3లో

# బీజేపీకి లొంగిపోయిన అన్నాడీఎంకే

తమిళనాడులోని అన్నాడీఎంకే అవినీతి కారణంగా బీజేపీకి లొంగిపోయిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రస్తుతం ఆ పార్టీ తమిళనాడులోకి బీజేపీ ప్రవేశానికి వాహనంలా మారిందని విమర్శించారు. మరికొద్ది రోజుల్లో రాష్ట్రంలోని అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ కన్యాకుమారిలో జరిగిన సభలో పాల్గొన్న రాహుల్, బీజేపీ-అన్నాడీఎంకేపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర రాజకీయాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ, ద్రవిడ సిద్ధాంతాన్ని ఆర్ఎస్ఎస్ ద్వేషిస్తోందని, అదే తమిళనాడుపై పాలన సాధించాలనే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ప్రతి రాష్ట్రానికి సొంత స్వరూపం, సంస్కృతి, భాష ఉంటాయని గుర్తుచేసిన ఆయన, ఆ రాష్ట్ర ప్రజలే తమ రాష్ట్రాన్ని పాలించాలి అన్నది కాంగ్రెస్ సిద్ధాంతమని తెలిపారు. బీజేపీ మాత్రం ఒకే సంస్కృతి, ఒకే భాష, ఒకే చరిత్ర అనే విధానాన్ని ముందుకు తీసుకెళ్తోందని రాహుల్ గాంధీ విమర్శించారు.

ఇది భారతదేశంలోని విభిన్నతను దెబ్బతీసే ప్రయత్నమని ఆయన అభిప్రాయపడ్డారు. తమిళనాడు ప్రజలే తమ రాష్ట్రాన్ని పాలించాలని, ఢిల్లీ నుంచి నియంత్రణ ఉండకూడదని స్పష్టం చేశారు. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభావంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళనాడుపై నియంత్రణ సాధించాలనుకున్నారని ఆరోపించారు. ఆ క్రమంలో ఏఐఏడీఎంకే నాయకుడు పళనిస్వామి ద్వారా రాష్ట్రాన్ని ప్రభావితం చేయాలని ప్రయత్నించారని పేర్కొన్నారు.

**అగ్నికి ఆహుతి చేశారంటూ ఆరోపణలు**

తమిళ భాష, సంస్కృతి, చరిత్రను కాపాడేందుకు డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు కట్టుబడి ఉన్నాయని రాహుల్ గాంధీ అన్నారు. ప్రజల స్వాభిమానాన్ని కాపాడే పోరాటంలో ఈ



కూటమి ముందుంటుందని చెప్పారు. అదే సమయంలో, మణిపూర్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై కూడా రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మణిపూర్?లో శాంతియుత పరిస్థితులను బీజేపీ ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు. ఒకప్పుడు ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని అగ్నికి ఆహుతి చేశారని ఆరోపించారు. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ అక్కడ గృహయుద్ధ వాతావరణం కొనసాగుతోందని అన్నారు.

మణిపూర్‌లో ఇటీవల జరిగిన దాడిలో ఐదేళ్ల బాలుడు, ఐదు నెలల శిశువు మృతి చెందడం దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేపిందని తెలిపారు. ఈ ఘటనల అనంతరం అక్కడి పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయని, ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టారని చెప్పారు. భద్రతా దళాలు పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి టియర్ గ్యాస్, స్మోక్ బాంబులను ఉపయోగించాల్సి వచ్చిందని వివరించారు. మణిపూర్‌లో హింస 2023 మే 3న ప్రారంభమైందని గుర్తుచేసిన రాహుల్ గాంధీ, మెయితీ, కుకీ సముదాయాల మధ్య జరిగిన ఘర్షణలు భారీ నష్టం కలిగించాయని చెప్పారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం, ప్రజల నిరాశ్రయత్వం వంటి సమస్యలు తీవ్రంగా పెరిగాయని అన్నారు. ఈ పరిణామాలను తమిళనాడుతో పోల్చుతూ, బీజేపీ దేశంలోని రాష్ట్రాలను ఢిల్లీ నుంచి నియంత్రించాలనే ఉద్దేశంతో పనిచేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. "ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ అధికారాన్ని కైవసం చేసుకుని, రాష్ట్రాలను కేంద్రం నుంచి నడపాలని బీజేపీ ప్రయత్నిస్తోంది" అని అన్నారు. ఏఐఏడీఎంకే గతంలో తమిళనాడులో కీలక పాత్ర పోషించిన పార్టీ అని, ప్రజల అభివృద్ధికి ఎంతో సేవ చేసిందని రాహుల్ గాంధీ గుర్తుచేశారు. అయితే ఇప్పుడు ఆ పార్టీ తన స్వరూపాన్ని కోల్పోయి, బీజేపీ చేతుల్లో ఒక సాధనంగా మారిపోయిందని విమర్శించారు. అవినీతి కారణంగా ఆ పార్టీ నాయకత్వం పూర్తిగా లొంగిపోయిందని ఆయన ఆరోపించారు. దేశంలో ప్రతి రాష్ట్రానికి సొంత గుర్తింపు ఉండాలని, ఆ గుర్తింపును కాపాడటం చాలా ముఖ్యమని రాహుల్ గాంధీ అన్నారు. బీజేపీ మాత్రం అన్ని సంస్కృతులను ఒకే రూపంలోకి తీసుకురావాలని చూస్తోందని విమర్శించారు. ఇది దేశ ఐక్యతకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇక తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ వేడి మరింత పెరిగింది. ఏప్రిల్ 23న ఒక్క దశలో పోలింగ్ జరగనుండగా, మే 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. ప్రధానంగా డీఎంకే ఆధ్వర్యంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్, ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ మధ్య పోటీ ఉండనుంది. ఈ కూటమిలో బీజేపీ, పీఎంకే వంటి పార్టీలు భాగస్వామ్యంగా ఉన్నాయి.

# 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు భారత్

భౌగోళిక రాజకీయ అస్థిరతల దృష్ట్యా, పెరుగుతున్న వాణిజ్య అంతరాయాల నేపథ్యంలో భారత్- దక్షిణ కొరియాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఇరు దేశాల మధ్య ఉన్న జజ్బూరా (సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం) చర్చలు ప్రారంభించడానికి అంగీకరించాయి. ప్రధాని నరేంద్ర మోదీ, దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్‌ల మధ్య జరిగిన చర్చల అనంతరం ఈ నిర్ణయాన్ని ప్రకటించాయి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం కలిసి పనిచేయాలని కూడా ఇరుపక్షాలు తీర్మానించాయి. మూడురోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్‌తో ప్రధాని మోదీ ఢిల్లీలో సమావేశమయ్యారు. సెమీ కండక్టర్ల తయారీ, రక్షణ రంగం, హరిత ఇంధనం, సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం వంటి అంశాలపై ఇరు దేశాధినేతలు చర్చలు జరిపారు.

భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలకు ప్రజాస్వామ్య విలువలే పునాదని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచే దిశగా నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధమైన పాలన అనేవి ఇరు దేశాల డీఎన్ఏలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఇరు దేశాల చర్చల అనంతరం మీడియా సమావేశంలో మట్లాడిన ప్రధాని, భారత్-దక్షిణ కొరియా మైత్రి ప్రపంచానికి శాంతి, స్థిరత్వ సందేశాన్ని ఇస్తుందని మోదీ అన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సమగ్ర వృద్ధి కోసం ఇరు దేశాలు ఒకే విధమైన దృక్పథాన్ని కలిగి ఉన్నాయని చెప్పారు. గత దశాబ్ద కాలంలో ఇరు దేశాల బంధం మరింత క్రియాశీలకంగా మారిందని వివరించారు. ప్రతి రంగంలోనూ కొత్త అవకాశాలను అందిపుచ్చు కుంటూ రెండు దేశాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని మోదీ స్పష్టం చేశారు.



"భారత్-కొరియా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 27 బిలియన్ డాలర్లకు చేరుకుంది. 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచే దిశగా ఈరోజు మేము పలు కీలక నిర్ణయాలు తీసుకున్నాం. రెండు దేశాల మధ్య ఆర్థికపరమైన లావాదేవీలను సులభతరం చేసేందుకు భారత్-కొరియా ఫైనాన్షియల్ ఫోరమ్‌ను ప్రారంభించాం. వ్యాపార సహకారాన్ని బలోపేతం చేసేందుకు ఒక పారిశ్రామిక సహకార కమిటీని ఏర్పాటు చేశాం. కీలకమైన సాంకేతికత, సరఫరా గొలుసుల్లో సహకారాన్ని పెంపొందించుకునేందుకు ఆర్థిక భద్రతా చర్చలకు శ్రీకారం చుడుతున్నాం. కొరియన్ కంపెనీలు, ముఖ్యంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలు భారత్‌లో ప్రవేశించడాన్ని సులభతరం చేయడానికి కొరియన్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేస్తాం. వచ్చే ఏడాది కాలంలో భారత్-కొరియా వాణిజ్య ఒప్పందాన్ని అప్‌గ్రేడ్ చేస్తాం." ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రస్తుతం అమల్లో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని పునరుద్ధరించే అంశంపై భారత్- కొరియా చర్చలు జరిపినట్లు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్? తెలిపారు. కొరియా వాణిజ్య మంత్రి యో హాన్-కూతో జరిగిన సమావేశంలో ఈ ఒప్పందంపై చర్చించినట్లు వివరించారు. "భారత్-కొరియా జజ్బూరా (సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం) ఉన్నతీకరణ చర్చలను తిరిగి ప్రారంభం, పునరుద్ధరించే మార్గాలపై మాట్లాడం. అలాగే పారిశ్రామిక సహకారం, హరిత ఇంధనం, డిజిటల్ వాణిజ్య రంగాల్లో మరింత లోతైన సహకారానికి గల అవకాశాలపై చర్చించాం" అని గోయల్ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. 2010 జనవరిలో అమల్లోకి వచ్చిన జజ్బూరా ఒప్పందంపై ఇరు దేశాలు దృష్టి సారించాయి. ఇప్పటివరకు దీనికి సంబంధించి 10కి పైగా సమీక్షా సమావేశాలు జరిగాయి. ఉక్కు, బియ్యం, రొయ్యల వంటి కొన్ని ఉత్పత్తుల ఎగుమతులను పెంచే ఉద్దేశంతో దక్షిణ కొరియా మార్కెట్‌లో ఈ ఉత్పత్తుల విస్తరణకు అవకాశం ఇవ్వాలని భారత్ గతంలో కోరింది. కొరియా సంస్థలు భారతీయ ఉక్కును కొనుగోలు చేయకపోవడం వంటి సమస్యలను కూడా భారత్ ప్రస్తావించింది.

**దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఘనస్వాగతం**

అంతకుముందు మూడు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఘనస్వాగతం లభించింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీలు లీ జే మ్యుంగ్, ఆయన భార్య కిమ్ హీ క్యుంగ్‌లకు సాదర స్వాగతం పలికారు. అనంతరం లీ సైనిక గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత రాజ్‌ఘాట్‌కు వెళ్లిన జాతిపిత మహాత్మా గాంధీకి నివాళు లర్పించారు. గాంధీజీ విగ్రహానికి పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అక్కడ ఉన్న సందర్శకుల పుస్తకంలో లీ తన సందేశాన్ని రాసి సంతకం చేశారు. ఎనిమిదేళ్ల తర్వాత దక్షిణ కొరియా దేశాధినేత భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

# రాజస్థాన్‌లోని రిఫైనరీ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా మంగళవారం ప్రారంభం కావాల్సిన రాజస్థాన్‌లోని రిఫైనరీ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పెద్ద ఎత్తున పొగ ఆ ప్రాంతాన్ని కమ్మేసింది. అగ్నిమాపక సిబ్బంది పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు శ్రమిస్తున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం రిఫైనరీలోని క్రూడ్ డిస్టిలేషన్ యూనిట్‌లో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. మంగళవారం ప్రధాని మోదీ అక్కడ పర్యటించి రిఫైనరీని ప్రారంభించాల్సి ఉండటంతో అక్కడ వేల మంది పోలీసులు మోహరించారు. ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ కూడా సోమవారం సాయంత్రం రిఫైనరీని సందర్శించనున్నారని అధికారులు తెలిపారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని, అగ్నిప్రమాదం వల్ల జరిగిన నష్టంపై అంచనా వేస్తున్నామని అధికారులు తెలిపారు.



**2013లో సోనియాగాంధీ ఈ రిఫైనరీకి శంకుస్థాపన**

బలోత్రాలోని ఈ రిఫైనరీని దేశపు తొలి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌గా తీర్చిదిద్దారు. హిందుస్థాన్ పెట్రోలియం, రాజస్థాన్ ప్రభుత్వం మధ్య జాయింట్ వెంచర్‌గా ఇది ఏర్పాటైంది. రాజస్థాన్‌లో అశోక్ గహ్లోత్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో 2013లో సోనియాగాంధీ ఈ రిఫైనరీకి శంకుస్థాపన చేశారు. అప్పుడు ప్రాజెక్ట్ వ్యయం రూ.43,129కోట్లు. అనంతరం జనవరి 16, 2018లో నరేంద్ర మోదీ ప్రభుత్వం దీనిని రీలాంచ్ చేసింది. ఈ మొత్తాన్ని రూ.79,459 కోట్లకు సవరించి ఈ ప్రాజెక్ట్ చేపట్టారు.

**దేశంలోని అతిపెద్ద అనుసంధానిత రిఫైనరీ- పెట్రో రసాయనాల కాంప్లెక్స్‌ల్లో ఒకటి!**

4,400 ఎకరాల్లో విస్తరించిన ఈ రిఫైనరీలో ఇంధనంతో పాటు భారీగా పెట్రోకెమికల్ ఉత్పత్తులను తయారు చేస్తారు. ప్లాస్టిక్, వ్యవసాయ పైపులు, ప్యాకేజింగ్ ఫిల్మ్‌లు, ఆటో విడిభాగాలు, సింథటిక్ ఫైబర్, వైద్య పరికరాలు, పెయింట్లు, డిటర్జెంట్ల తయారీకి ఇక్కడ తయారయ్యే పెట్రోకెమికల్స్ ఉపయోగపడతాయి. ఇది మంగళవారం అందుబాటులోకి వస్తే దేశంలోని అతిపెద్ద అనుసంధానిత రిఫైనరీ- పెట్రో రసాయనాల కాంప్లెక్స్‌ల్లో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు మొత్తం వార్షిక సామర్థ్యం 9 మిలియన్ మెట్రిక్ టన్నులు కాగా ఇందులో పెట్రోరసాయనాల ఉత్పత్తుల సామర్థ్యం 2.4 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉంది.

**రిఫైనరీ ప్రమాదంపై మాజీ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ ఆందోళన**

మరోవైపు రిఫైనరీలో జరిగిన అగ్నిప్రమాదంపై మాజీ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రిఫైనరీ రాజస్థానీయులందరికీ గర్వకారణమైన ప్రాజెక్ట్ అని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఈ ప్రాజెక్ట్?ను ప్రారంభించనున్న తరుణంలో ప్రమాదం జరగడం అత్యంత దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ప్రమాదంలో చిక్కుకున్న వారందరూ సురక్షితంగా ఉండాలని గహ్లోత్? ఆకాంక్షించారు.

**ప్రధాని మోదీ పర్యటనకు సన్నాహాలు**

ఇదిలా ఉండగా ప్రధాని మోదీ పచ్‌పద్రలో రిఫైనరీని ప్రారంభించి బహిరంగ సభలో ప్రసంగించనున్న నేపథ్యంలో అధికారులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా ముగ్గురు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్స్ (డీఐజీలు), 12 మంది సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీలు), సుమారు 5,000 మంది పోలీస్? సిబ్బందిని మోహరించనున్నారు.

**వేదిక వద్ద 100కు పైగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు**

రిఫైనరీ ప్రారంభోత్సవానికి హాజరయ్యే ప్రజలు సౌకర్యవంతంగా ఉండేందుకు విస్తృత ఏర్పాట్లు చేశామని జోధ్‌పూర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీపీ) సత్యేంద్ర సింగ్ తెలిపారు. "వివిధ జిల్లాలను కలుపుతూ ఆరు వేర్వేరు మార్గాల్లో పార్కింగ్ సౌకర్యాలు కల్పించాం. వాహనాల రద్దీని నియంత్రించేందుకు ట్రాఫిక్ మళ్లింపులు కూడా అమలు చేశాం" అని ఆయన అన్నారు. కార్యక్రమ వేదిక వద్ద కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు 100కు పైగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఐజీపీ సత్యేంద్ర సింగ్ తెలిపారు.

## వచ్చే 4,5 రోజులు నిప్పుల కొలిమే

దేశంలో ఇప్పటికే ఎండలు మండిపోతున్నాయి. కాగా రానున్న నాలుగైదు రోజుల పాటు దేశంలోని వాయువ్య, మధ్య, తూర్పు ప్రాంతాల్లో తీవ్ర వడగాల్పులు (హీట్ వేవ్స్) వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) సోమవారం తెలిపింది. ముఖ్యంగా ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 25 మధ్య వివిధ తేదీల్లో హరియాణా, చండీగఢ్, ఢిల్లీ, పంజాబ్, తూర్పు రాజస్థాన్, విదర్భ, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, పశ్చిమ రాజస్థాన్, మధ్యప్రదేశ్, గంగానది పరివాహక పశ్చిమ బంగాల్, ఝార్ఖండ్, ఒడిశాలోని కొన్ని ప్రాంతాల్లో, తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో వడగాల్పులు వీస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. "ఏప్రిల్ 20-26 మధ్య గంగా పరివాహక పశ్చిమ బంగాల్; ఏప్రిల్ 20-22 మధ్య తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్; ఏప్రిల్ 20-24 మధ్య కేరళ, మాహే, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం, యానాం; ఏప్రిల్ 24, 25 తేదీల్లో గుజరాత్ తీర ప్రాంతాల్లో ఉక్కపోతతో కూడిన వేడి వాతావరణం ఉండే అవకాశం ఉందని" ఐఎండీ తెలిపింది. ఏప్రిల్ 20, 21 తేదీల్లో హరియాణా, చండీగఢ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, విదర్భ ప్రాంతాల్లోనూ, ఏప్రిల్ 20న ఛత్తీస్‌గఢ్, ఏప్రిల్ 20-22 మధ్య ఒడిశాలో రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని ఐఎండీ వెల్లడించింది.

**ఉరుములతో కూడిన వర్షాలు, వడగళ్ల వానలు**

మరోవైపు సోమవారం నాడు దక్షిణ, మధ్య, తూర్పు, వాయువ్య భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో మోస్తరు నుంచి తీవ్రమైన ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. అలాగే సోమవారం- మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడా, మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్‌లో వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**ఈశాన్య రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు**

ఇక ఈశాన్య రాష్ట్రాల విషయానికి వస్తే, అక్కడ విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ముఖ్యంగా అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయ రాష్ట్రాల్లో ఏప్రిల్ 23 వరకు ఉరుములు, మెరుపులు, బలమైన గాలులతో కూడిన వర్షాలు విస్తారంగా కురుస్తాయని తెలిపింది. కొన్ని చోట్ల మాత్రం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిపిస్తాయని పేర్కొంది. అదే విధంగా నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురల్లోనూ ఏప్రిల్ 22 వరకు ఇలాంటి పరిస్థితులే ఉంటాయని అంచనా వేసింది. ఐఎండీ ప్రకారం, అరుణాచల్ ప్రదేశ్‌లో ఏప్రిల్ 20, 21 తేదీల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం కావచ్చని, రవాణా సౌకర్యాలకు కూడా అంతరాయం కలగవచ్చని పేర్కొంది. అంతేకాదు స్థానికంగా వరదలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని కొండ ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని పేర్కొంది. ఇక దేశంలోని ఇతర ప్రాంతాల విషయానికి వస్తే, పశ్చిమ హిమాలయ ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో హిమపాతం, ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. వెస్ట్రన్ డిస్టర్బెన్సెన్స్, చక్రవాత పరిభ్రమణాల వంటి వివిధ వాతావరణ పరిస్థితులు ప్రస్తుతం దేశవ్యాప్తంగా వాతావరణ మార్పులకు కారణమవుతున్నాయని ఐఎండీ తెలిపింది.

**వేసవిలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి**

వేసవి ఎండలు మండిపోతున్న ప్రస్తుత తరుణంలో చిన్నపిల్లలు, వృద్ధులు సహా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్యలో అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లడం మంచిది కాదని చెబుతున్నారు. ఎందుకంటే ఆ సమయంలో సన్ స్ట్రోక్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చెమట రాకపోవడం, తీవ్రమైన అలసట, తలనొప్పి, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. సన్ స్ట్రోక్ బ్రెయిన్‌పై ప్రభావం చూపే ప్రమాదం ఉండటంతో నిర్లక్ష్యం చేయొద్దని సూచిస్తున్నారు.

## 'లారక్ ద్వీపానికి దూరంగా ఉండండి'

పర్షియన్ గల్ఫ్? ప్రాంతంలోని భారతీయ చమురు నౌకలకు తాజాగా ఇండియన్ నేవీ అడ్వైజరీ జారీ చేసింది. భద్రతా కారణాల రీత్యా లారక్ ద్వీపం పరిసరాలకు దూరంగా ఉండాలని సూచించింది. భారత నౌకాదళం ఆదేశించినప్పుడు మాత్రమే ప్రయాణించాలని సూచించింది. ఏప్రిల్? 18న ఇరాన్?కు చెందిన ఇస్లామిక్? రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్? (ఐఆర్?జీసీ) రెండు భారతీయ నౌకలపై కాల్పులు జరిపిన నేపథ్యంలో, భారత నౌకాదళం తాజాగా ఈ అడ్వైజరీ జారీ చేసింది. మరోవైపు హర్మూజ్ జలసంధి వద్ద భారత నౌకాదళం భద్రతను మరింత కట్టుదిట్టం చేసింది. హర్మూజ్ జలసంధిని దాటేందుకు వేచి ఉన్న అన్ని భారతీయ నౌకల భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొంది.

**11 నౌకలు దాటాయ్**

ఇప్పటి వరకు 11 భారతీయ నౌకలు ఈ హర్మూజ్ జలసంధిని దాటాయి. ఏప్రిల్ 18న 'దేశ్ గరిమ' అనే చివరి ట్యాంకర్ ఈ జలసంధిని దాటింది. అదే రోజు 'జగ్ అర్నవ్', 'సన్మార్ హెరాల్డ్' అనే 2 భారతీయ నౌకలు ఈ జలసంధిని దాటేందుకు ప్రయత్నించగా, ఇరాన్ కాల్పులు జరపడంతో అవి వెనక్కి మళ్లాల్సి వచ్చింది. దీనితో ఈ కాల్పుల ఘటనను భారత విదేశాంగశాఖ తీవ్రంగా ఖండించింది. భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీని పిలిపించి నిరసన వ్యక్తం చేసింది. కాగా, ప్రస్తుతం హర్మూజ్‌ను దాటిన 'దేశ్ గరిమ' నౌకకు అరేబియా సముద్రంలో భారత నౌకాదళం ఎస్కార్ట్ (రక్షణ) కల్పిస్తోంది. ఇది బహుశా ఏప్రిల్ 22న ముంబయికి చేరుకోవచ్చని భావిస్తున్నారు.

## అమెరికాతో రెండో విడత చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు



అమెరికాతో జరగాల్సిన రెండో విడత చర్చల్లో పాల్గొనడంపై ఇప్పటివరకు ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సోమవారం ఇరాన్ స్పష్టంచేసింది. వాషింగ్టన్ నుంచి వైరుధ్యపూరిత చర్యలు ఎదురవుతున్నాయని, ఈ నేపథ్యంలోనే ఈ వైఖరి తీసుకున్నట్లు తెలిపింది. టెహ్రాన్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘేయి ఈ విషయాలు వెల్లడించారు. తదుపరి చర్చల గురించి తాము ఇంకా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని ఆయన స్పష్టంగా చెప్పారు. దౌత్య మార్గాన్ని అనుసరిస్తున్నామని చెబుతూనే అమెరికా ద్వంద్వ వైఖరితో వ్యవహరిస్తోందని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి విమర్శించారు. కాల్పుల విరమణ ఒప్పందం ప్రారంభం నుంచే అమెరికా నుంచి తమకు వ్యతిరేకత ఫిర్యాదులు ఎదురయ్యాయని బాఘేయి పేర్కొన్నారు. తాజాగా ఆదివారం రాత్రి హర్మూజ్ జలసంధిలో ఇరాన్ వాణిజ్య నౌకపై అమెరికా దాడి చేసిందని, ఇది కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని, దురాక్రమణ చర్య అని ఆరోపించారు. కాగా అమెరికా దిగ్బంధనాన్ని తప్పించుకునేందుకు ప్రయత్నించిన ఇరాన్ కార్గో షిప్‌ను అడ్డగించి, స్వాధీనం చేసుకున్నామని ఆదివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ విషయాన్ని బఘేయి ప్రస్తావిస్తూ.. అమెరికా చర్యల్లోని ఈ అస్థిరత, చర్చల ప్రక్రియపై తమకున్న అపనమ్మకాన్ని మరింత పెంచుతోందని అన్నారు. గతంలో అమెరికా రెండుసార్లు దౌత్యానికి ద్రోహం చేసిందని, తమ సార్వభౌమత్వంపై దాడి చేసిందని గుర్తుచేశారు. ఈ అనుభవాలను విస్మరించలేమని, జాతీయ ప్రయోజనాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే భవిష్యత్ మార్గంపై నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టంచేశారు. మంగళవారం పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో చర్చలు ఉంటాయని ట్రంప్ చెబుతున్న నేపథ్యంలో.. ఇరాన్ తాజా ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# మే చివరి నాటికి బ్యారేజీల మరమ్మతులు పూర్తి కావాల్సిందే!

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ చర్యల్లో తెలంగాణ ప్రభుత్వం వేగం పెంచింది. మేడిగడ్డ కుంగుబాటు, ఇతర లోపాలు తలెత్తిన బ్యారేజీల పునరుద్ధరణకు కావాల్సిన డిజైన్లను సిద్ధం చేసుకుంటోంది. ప్రధానంగా బోర్ల తవ్వకంపైనే కీలక సమాచారం ఆధారపడి ఉన్నట్లు నిపుణులు సూచిస్తుండడంతో రోటర్ ట్రైప్ డ్రిల్లింగ్ విధానంలో ముమ్మరంగా తవ్వకాలు చేస్తున్నారు. ఈ తరహా యంత్రాలు దేశవ్యాప్తంగా పరిమిత సంఖ్యలో ఉండటంతో వాటిని సమకూర్చుకునే పనిలో ఇంజినీర్లు బిజీగా ఉన్నారు. వీలైనన్ని మెషిన్లు ఏర్పాటు చేసి, వేగంగా పరీక్షలు పూర్తి చేయాలని ఇటీవల నిర్వహించిన సమీక్షల్లో సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.



### అతి జాగ్రత్తగా పరీక్షలు

మేడిగడ్డ బ్యారేజీలో 2023 అక్టోబర్?లో ఏడో బ్లాకులో పియర్స్ కుంగుబాటుకు లోనయ్యాయి. అప్పటి నుంచి బ్యారేజీ ఆపరేటింగ్‌ను పూర్తిగా నిలిపివేశారు. దీంతో బ్యారేజీల వద్ద పెద్ద ఎత్తున ఇసుక మేటలు వేసింది. కుంగిన ప్రాంతాల్లో పునాదుల్లోకి ఇసుక, నీటి ప్రవాహం వెళ్లి చేరింది. ఇప్పుడు ర్యాఫ్ట్ వద్ద బోర్ డ్రిల్లింగ్‌లను చేపట్టారు. బోర్ తవ్వకాలతో ఇప్పటికే కదిలిన నిర్మాణాలు మళ్లీ కుదుపునకు లోనయ్యే వీలుంటుంది. అందుకే రోటర్ ట్రైప్ మెషిన్లను వినియోగిస్తున్నారు. బ్యారేజీల్లో కాంక్రీట్ పటుత్వంపై పరీక్ష? : ఒక్కో అడుగును అతి జాగ్రత్తగా తవ్వకుంటూ వెళ్తున్నారు. మూడు బ్యారేజీల్లో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో ఏక కాలంలో తవ్వకాలు చేపట్టాలంటే 100కు పైగా మెషిన్లు అవసరమని ఇంజినీర్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. మరోవైపు బ్యారేజీల్లో కాంక్రీట్ ఎంత పటుత్వంగా ఉంది, ఇతరత్రా లోపాలు ఇంకా ఏవైనా ఉన్నాయా అనేది భూ భౌతిక, టెక్నికల్ పరీక్షల ద్వారా గుర్తించనున్నారు. ఇందులో అనుభవం ఉన్న సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్) నిపుణుల నేతృత్వంలో ఈ టెస్టులను నిర్వహిస్తున్నారు. మే నెలాఖరు వరకు ఓ అంచనా : అధునాతన గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ స్కానింగ్, ఎలక్ట్రో రెసిఫినిటీ టెస్ట్, డ్రోన్ సర్వేలు చేయనున్నారు. ఎన్జీఆర్ఐ (నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) సహకారం కూడా తీసుకుంటున్నారు. బ్యారేజీల పునరుద్ధరనకు ఏం చేయాలనేది మే నెలాఖరు నాటికి ఒక అంచనాకు వచ్చే అవకాశాలు ఉంటాయని నీటి పారుదల అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. అప్పటిలోగా పరీక్షలు పూర్తవుతాయని, ఆ ఫలితాల ఆధారంగా డిజైనర్ కన్సల్టెంట్ ఆఫ్రి ఇండియా పునరావాస డిజైన్లు రూపొందించే అవకాశం ఉంది. దీనికి ఐఐటీ ముంబయి ఎక్స్పర్ట్స్ సహకరించనున్నారు. వానాకాలంలో డిజైన్లు సిద్ధం చేసుకుని మరమ్మతు పనులు ప్రారంభించనున్నట్లు ఇంజినీర్లు చెబుతున్నారు. మేడిగడ్డ బ్యారేజీని ఈరోజు సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలంలో గోదావరి నదిపై ఉన్న ఈ బ్యారేజీ రెండున్నరేళ్ల కింద కుంగడంతో ప్రభుత్వం పునరుద్ధరణ చర్యలు చేపట్టిన నేపథ్యంలో సీఎం పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. ఈ పరీక్షలు సహా ఇతర పనులను సీఎం పరిశీలిస్తారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ అప్పట్లో బుంగలు పడినటువంటి లోపాలు వెలుగుచూశాయి. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) మార్గదర్శకాల మేరకు నీటిపారుదలశాఖ బ్యారేజీల పునరుద్ధరణ చర్యలను జాగ్రత్తగా చేపడుతోంది.

### తానే స్వయంగా పరిశీలిస్తానని చెప్పి

ఇటీవల హైదరాబాద్‌లో మేడిగడ్డ బ్యారేజీ పనులపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో పునరుద్ధరణ, పునరావాస చర్యల్లో వేగం పెంచాలని, ఇతర రాష్ట్రాల నుంచి అవసరమైన మెషిన్లు తెప్పించాలని సీఎం ఆదేశించారు. తాను స్వయంగా పనులను పరిశీలిస్తానని అధికారులకు ఆనాడే చెప్పారు. ఈ మేరకు మేడిగడ్డ బ్యారేజీ వద్ద జరుగుతున్న బోర్ డ్రిల్లింగ్, ఇతర పనులను ఈరోజు చూడనున్నారు. అనంతరం నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి డ్యాం సైట్‌లో అధికారులతో సీఎం సమావేశమై సమీక్ష చేయనున్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాల బీభత్సం

-మొదటిపేజీ తరువాయి

ఆరబోస్తే వరదలో కొట్టుకోపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా నిజామాబాద్ జిల్లాలో సాయంత్రం వేళ ఈదురుగాలులతో పాటు వడగళ్లతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఉదయం ఎండలు దంచి కొట్టడం, సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మార్పు చెంది వర్షం పడటం సర్వసాధారణంగా మారింది. ఈ అకాల వర్షాలతో కోతకు సిద్ధమైన మొక్కజొన్న, వరి పంట నేలవాలగా, రైతులు తీవ్రంగా నష్టపోయారు. గాలివాన ధాటికి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. జిల్లాలోని సిరికొండ, డిచ్‌పల్లి, ఇందల్‌వాయి, ధర్పల్లి మండలాల్లో వర్షం బీభత్సానికి చేతికొచ్చిన పంట మొత్తం నేలపాలైంది.



### నీటి పాలైన ధాన్యం

ఇందల్‌వాయి, చాంద్రాయన్?పల్లి, సిర్నపల్లి, సిరికొండ, కుర్దుల్‌పేట్‌తో పాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నీటి పాలైంది. ఆరుకాలం కష్టపడి పండించిన పంట వరద పాలవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

### ఎగిరిపడిన పైకప్పులు

మెదక్ జిల్లా రామాయంపేటలో సాయంత్రం ఈదురు గాలులు, వడగళ్లతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులకు మామిడి కాయలు నేల రాలాయి. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్‌లో ఈదురు గాలులకు చెట్లు నేల కూలాయి. ఝరాసంగం మండలం జీర్లపల్లి, చిలేమామిడి గ్రామాల్లో రోడ్లపై చెట్లు విరిగిపడ్డాయి. పలుచోట్ల ఇళ్ల పైకప్పు రేకులు ఎగిరి పడిపోయాయి. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, బాలానగర్ జగద్గిరిగుట్ట, షాపూర్‌నగర్, సూరారం, గండమైసమ్మ ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. ఈదురు గాలులతో కూడిన వర్షానికి చింతల్, పద్మనగర్?లో వేర్లతో సహా భారీ వృక్షం నేలకొరికింది. చెట్టు ధాటికి రెండు కరెంట్ స్తంభాలు నేలకొరగడంతో, వాటి కింద ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి.

నా ఆరెకరాల పొలం అకాల వర్షం ధాటికి నాశనమైంది. విత్తు లేకుండా పూర్తిగా రాలిపోయింది. కేవలం గడ్డి మాత్రమే మిగిలింది. దీనిని ఏం చెయ్యాలో కూడా అర్థం కావడం లేదు. పంట పాడవకుండా ఉండేందుకు రూ.70 వేలు ఖర్చు చేసి రెండుసార్లు మందు కొట్టాం. మేం చేయాల్సిందంతా చేశాం. సాయంత్రం 4.30కు గాలి వీచింది. 5 గంటల వరకు వర్షం పడింది. అకాల వర్షం కారణంగా చేతికందిన పంట నేలపాలైంది. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి" వడ్లన్నీ కొట్టుకుపోయాయి : అకాల వర్షంతో తమ పంట మొత్తం నాశనం అయిపోయిందని ఓ రైతు తన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమపై దయ ఉంచి ఆదుకోవాలని వేడుకున్నారు. 6 నెలలు కష్టపడి పండించిన పంట వడగళ్ల వాన కారణంగా ఒక్కసారిగా నేలపాలైందని తెలిపారు. మరో వ్యక్తి వడగళ్ల వాన కారణంగా భారీగా నీరు ప్రవహించిందని చెప్పుకొచ్చారు. దీంతో వడ్లన్నీ కొట్టుకుపోయాయని తెలిపారు. తనకు రెండు ట్రాలీల వడ్లు మాత్రమే మిగిలాయని చెప్పారు. దానిలో 10 సంచుల వరకు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాయని వివరించారు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కోనుగోలు చేయాలని కోరారు.

## ఢిల్లీకి హరీశ్‌రావు బృందం.. కాళేశ్వరం కమిషన్‌పై న్యాయపరమైన చర్చలు

పార్టీ ఫిరాయింపులు, కాళేశ్వరం కేసుల నేపథ్యంలో న్యాయపరమైన చర్చల కోసం బీఆర్ఎస్ త్రిసభ్య బృందం ఢిల్లీకి చేరుకుంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం సీనియర్ న్యాయవాదులతో హరీశ్‌రావు, వినోద్ కుమార్, వద్దిరాజు రవిచంద్ర సమావేశం కానున్నారు. కాళేశ్వరంపై రేపు తెలంగాణ హైకోర్టులో తీర్పు రానుంది. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయింపుల కేసు, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై బీఆర్ఎస్ త్రిసభ్య బృందం చర్చించనుంది. ఒకవేళ హైకోర్టులో తీర్పు వ్యతిరేకంగా వస్తే సుప్రీంకోర్టులో పిటిషన్ వేసే అవకాశం ఉంది. దీనిపై కూడా న్యాయవాదులతో చర్చించనున్నారు

## ఎంఎంటీఎస్ లలో మహిళలకు ఫ్రీ...

### ఏడాదికి 10 కోట్లు ఇస్తామంటున్న సర్కార్

**హైదరాబాద్ :** హైదరాబాద్ సిటీలో రోజురోజుకూ ట్రాఫిక్ ఊహించని రీతిలో పెరుగుతోంది. దాంతో హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంఎంటీఎస్ రైళ్లలో అందరికీ ఉచిత ప్రయాణం కల్పించాలని సంచలన నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ సిటీలో నిరంతరం పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, వాయు కాలుష్య సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా నగర ప్రజలకు పర్యావరణహితమైన, చౌకైన ప్రజారవాణాను అందుబాటులోకి తెచ్చేందుకు ఎంఎంటీఎస్ రైళ్లలో అందరికీ ఉచిత ప్రయాణం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ విప్లవాత్మక నిర్ణయం వల్ల సామాన్యులపై రవాణా భారం తగ్గడమే కాకుండా, నగరంపై వ్యక్తిగత వాహనాల ఒత్తిడి కూడా తగ్గుతుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి ఈ పథకాన్ని ఏడాది పాటు ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ ప్రతిష్టాత్మక పథకానికి సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, సీఎస్ రామకృష్ణారావు సహా కొందరు ప్రభుత్వ ఉన్నతాధికారులు దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవతో ఇప్పటికే చర్చలు జరిపారు. ప్రస్తుతం ఎంఎంటీఎస్ రైళ్ల ద్వారా లభిస్తున్న సుమారు రూ. 10 కోట్ల వార్షిక ఆదాయాన్ని, ప్రయాణికుల సంఖ్యతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేసింది. గతంలో రోజుకు 1.20 లక్షల మంది ప్రయాణించినా, ప్రస్తుతం సరైన సమయపాలన, ఫ్రీక్వెన్సీ లేకపోవడంతో ఆ సంఖ్య కేవలం 40 వేల లోపునకు పడిపోయింది. ఈ ఆదరణను తిరిగి పెంచేందుకు, ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు, వ్యక్తిగత వాహనాల కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం పకడ్బందీ వ్యూహాన్ని రచించింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా, పురపాలక అభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్ దక్షిణ మధ్య రైల్వే శాఖకు రాసిన లేఖలో పలు కీలక సూచనలు చేశారు. రద్దీ సమయాల్లో రైళ్ల సంఖ్యను పెంచడం, రైల్వే స్టేషన్లలో కనీస సౌకర్యాలను మెరుగుపరచడం వంటి అంశాలను ప్రస్తావించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎంఎంటీఎస్ సర్వీసులపై ఇటీవల సమీక్షించారని రైల్వే జీఎంకు రాసిన లేఖలో తెలిపారు. రద్దీ వేళల్లో ఎంఎంటీఎస్ రైలు సర్వీసులు పెంచాలని, స్టేషన్లలో సౌకర్యాలు మెరుగు పరచాలని కోరారు. అంతేకాకుండా, ప్రయాణికులకు 'లాస్ట్ మైల్ కనెక్టివిటీ'ని అందించడానికి రైల్వే స్టేషన్ల నుండి ఇంటికి చేరుకునేలా ఆర్టీసీ షటిల్ బస్సులను నడిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇందుకోసం స్టేషన్ ప్రాంగణాల్లో అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరారు. దక్షిణ మధ్య రైల్వే ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందిస్తూ, ముసాయిదా ఎంవోయూ పంపాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్ సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రైల్వేశాఖకు ఇవ్వాల్సిన రూ.491.45 కోట్లు చెల్లించాలని సైతం కోరింది. రైల్వే బోర్డు నిబంధనల ప్రకారం అనుమతులు లభించిన వెంటనే, రైళ్ల సమయాలు, నిర్వహణపై స్పష్టత రానుంది. ఎంఎంటీఎస్ రెండో దశకు సంబంధించిన నిధుల చెల్లింపు అంశం కూడా ఈ చర్చల్లో ప్రముఖంగా నిలిచింది.

## ఆ ఇద్దరి పేర్లు ఆమోదించండి

-మొదటిపేజీ తరువాయి

దీంతో పాటు విద్యారంగానికి సంబంధించి పలు అంశాలు వారి మధ్య చర్చకు వచ్చినట్లుగా ముఖ్యమంత్రి కార్యాలయం ఎక్స్‌లో పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును పట్టి పిడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అంతం చేయడమే లక్ష్యంగా లోక్?భవన్‌లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. తెలంగాణ యువతను,విద్యా వ్యవస్థను మాదకద్రవ్యాల బారి నుంచి రక్షించేందుకు ప్రభుత్వం, లోక్ భవన్ కలిసి కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. దాదాపు గంటకు పైగా సాగిన ఈ సమావేశంలో గవర్నర్ పలు నిర్మాణాత్మక సూచనలు చేశారని ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించింది. విద్యార్థులు విద్యాసంస్థల్లో అడుగుపెట్టే తొలి రోజే డ్రగ్స్?కు వ్యతిరేకంగా దృఢ నిశ్చయంతో ఉండాలని గవర్నర్ సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ పొందే సమయంలోనే 'మేము మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటాం వాటిని ప్రోత్సహించం' అని విద్యార్థుల నుంచి అధికారికంగా ప్రమాణ పత్రం తీసుకోవాలని సూచించారు.

### సీఎంకు పలు కీలక సూచనలు చేసిన గవర్నర్

విద్యాసంస్థల్లో కేవలం చదువు మాత్రమే కాకుండా, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై నిరంతరం అవగాహన కల్పించాలని, విద్యార్థులతో సామూహిక ప్రమాణాలు చేయించాలని సీఎం రేవంత్ రెడ్డికి గవర్నర్? సూచించారు. మాదకద్రవ్యాల నివారణపై రాష్ట్రస్థాయిలో చైతన్యం తీసుకురావడానికి జూన్ 12న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గవర్నర్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించనుంది. ఈ సభ ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు, యువతకు డ్రగ్స్ లేని సమాజం ప్రాముఖ్యతను వివరించనున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలపై రేవంత్ రెడ్డితో గవర్నర్ చర్చించారు. కేవలం డ్రగ్స్ అంశమే కాకుండా, రాష్ట్రంలోని విద్యా రంగంలో మౌలిక వసతులు, యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న విద్యావేత్తల పోస్టులు, ఉన్నత విద్యా ప్రమాణాల మెరుగుదలపై భేటీలో చర్చకు వచ్చినట్లుగా తెలిసింది. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా విద్యా సంస్థల పనితీరు ఉండాలని పేర్కొన్నారు.

గవర్నర్ చేసిన ప్రతిపాదనల పట్ల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. ఆయన సూచించిన విధంగా అడ్మిషన్ల సమయంలో అఫిడవిట్లు తీసుకోవడం, విద్యార్థులతో ప్రమాణం చేయించడం వంటి అంశాలను తక్షణమే అమలు చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జూన్ 12న జరగబోయే కార్యక్రమానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

### ఎమ్మెల్సీల నియమాకం విషయంలో

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి నెలకొన్న ఉత్కంఠను తొలగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గంలో కొనసాగుతున్న మహమ్మద్ అజారుద్దీన్ పదవికి ఈ నెలాఖరుతో గడువు ముగియనుంది. రాజ్యాంగం ప్రకారం, ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ కాకుండా మంత్రిగా ప్రమాణం చేసిన వ్యక్తి, ఆరు నెలల లోపు ఏదో ఒక సభలో సభ్యుడిగా ఎన్నిక కావాలి. అజారుద్దీన్ మంత్రి పదవి చేపట్టి ఈ నెల 30 నాటికి ఆరు నెలలు పూర్తి కానున్నాయి. ఒకవేళ ఈలోగా గవర్నర్ ఆయన ఎమ్మెల్సీ నియామక ఫైల్‌పై సంతకం చేయకుంటే, ఆయన తన మంత్రి పదవిని కోల్పోయే ప్రమాదం ఉంది. శనివారం ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గవర్నర్‌ను కలిసి రాజ్యాంగపరమైన చిక్కులు రాకుండా వివరణ ఇచ్చారు. గతంలో కోర్టులో ఉన్న సాంకేతిక ఇబ్బందులు తొలగిపోయినందున, తక్షణమే ఆమోద ముద్ర వేయాలని గవర్నర్?ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

## మళ్లీ వచ్చేది 100 శాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడితే తెలంగాణ అనొద్దని నాడు దాడి చేసిన్రు. చంద్రబాబు నాడు కరెంట్ ఛార్జీలు పెంచితే నేను ఉత్తరం రాశా. తెలంగాణా ఉద్యమం చేస్తానని హెచ్చరించా. బషీర్ బాగ్ లో రైతులపై కాల్పులు జరిపిన బాబు పాలనపై ధ్వజమెత్తి ఉద్యమాన్ని ఆరంభించాను. రోషయ్య 14 ఎఫ్ అని ఓ జీవో తెచ్చి తెలంగాణ వారికి ఉద్యోగాలు రాకుండా అడ్డుకున్నారు. ఆనాడే ఆమరణ దీక్షకు బయల్దేరా. చిదంబరం ప్రకటన తర్వాత హైడ్రామా క్రియేట్ చేశారు. వచ్చిన తెలంగాణాకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు క్లిష్టమైన విషయం. బిహార్ లో పని చేస్తున్న జీఆర్ రెడ్డి అనే చొప్పదండి ఇంజనీర్ ను పిలిపించుకుని ప్రణాళిక రూపొందించుకున్నాం. మిషన్ కాకతీయ వంటి అద్భుతమైన పథకాలు తీసుకొచ్చాం. మిషన్ భగీరథ పూర్తి చేయకుంటే ఓట్లడగనని చెప్పిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారా.. నేను తప్ప..?' అని వ్యాఖ్యానించారు.

### 100% బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తది..

చీకట్లో దడుసుకుంటే చెట్టే నీ చుట్టూరా భయపెడతదంటూ జగిత్యాల దివంగత కవి అలిశెట్టి ప్రభాకర్‌ను గుర్తు చేసుకున్నారు కేసీఆర్. 'జీవన్ రెడ్డి జగిత్యాలకు మాత్రమే పరిమితమైన నాయకుడు కాదు.. ఆయనకు రాష్ట్ర వ్యాప్తంగా పేరుంది. నేను ముఖ్యమంత్రి అయ్యాక కరీంనగర్ లో నన్ను బోర్నపల్లి గురించి అడిగిండు. తన నియోజకవర్గం పట్ల జీవన్ రెడ్డి కన్సర్న్ ఏంటో అందరికీ తెలిసిందే. జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరితే మంచి ప్రభావం ఉంటుందని సర్వేల్లో కూడా చాలా మంది చెప్పారు. నేను, జీవన్ రెడ్డి ఇకపై ఒక కుటుంబంలా, అన్నదమ్ముల్లా పని చేయనున్నాం. నూరు శాతం బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తది. జీవన్ రెడ్డిని మంచి పదవిలో చూస్తారు' అని కేసీఆర్ తెలిపారు.

### నూటినూరు శాతం మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

నూటినూరు శాతం మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పునరుద్ఘాటించారు. జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ చాలా భయంకరమైన పరిస్థితుల్లో ఉండే, దుఖం వచ్చేది ఎమ్మెల్యేలుగా ఉన్ను ఏం చేయలేని పరిస్థితి.. ఆగమాగం. ఎట్లుండె తెలంగాణ. తెలంగాణ రాకముందు ఎంత భయంకరమైన బాధలుండే.. ఎంత కష్టముండే.

అసెంబ్లీలో వరంగల్ ఎమ్మెల్యే ఉండే ఏదో విషయంలో ఆయన మాట్లాడపోతే .. ఏ అసెంబ్లీలో తెలంగాణ అని మాట్లాడొద్దు.. అనొద్దు.. నిషేధం. అంత భయంకరమైన వివక్ష. మన భాష, మన బతుకు మీద, మన నీళ్ల మీద దాడి, మన ఉద్యోగాల మీద మన వనరుల మీద, మన ఆస్తుల మీదమొత్తం దోపిడీ చేయడం తప్ప ఇక్కడి ప్రజలను బికారీల్లాగా వదిలిపెట్టారని కేసీఆర్ అన్నారు.

### గంజి కేంద్రాలు పెట్టేవాళ్లు..

రైతాంగం ఆగమాగమైపోయి చెట్టుకొకలు పుట్టుకొకరు అయిపోయారని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సారెస్పీ కాలువ ఉన్నట్వంటి జగిత్యాల, మెట్‌పల్లి, చొప్పదండి ప్రాంతాల నుంచి కూడా దుబాయికి, బొంబాయికి వలసలు, పాలమూరు జిల్లా అయితే భయంకరమైన వలసలు. కొన్ని పార్టీలు చేసే పని చూస్తే బాధ కలిగేది. మహబూబ్‌నగర్ జిల్లాలో నూటికి 90 మంది యువకులు వలస. బతుకాలంటే బతుకపోవాలే. అక్కడ బతుకు లేదు. ఉన్న ముసలోళ్లకు వాళ్లు డబ్బులు పంపిస్తే కంట్రోల్ బియ్యం కొనుక్కొని తిని బతకాలి. అండ్ల కొంతమందికి అందకపోతే కొన్ని పార్టీల వాళ్లు తామేదో గొప్పతనం చేసినట్టు గంజి కేంద్రాలు పెట్టేవాళ్లు. అంత అద్వాన్న స్థితికి తెలంగాణను దిగజార్చారు. అది కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వం కావొచ్చు. మంచినీళ్లు ఇయ్యలె. కరెంట్ ఇయ్యలె. మనదగ్గర నిలదీసే నాయకులు లేరు. అందరూ కట్టుబానిసలైపోయారు. ఆ పరిస్థితుల్లో మూలిగే నక్క మీద తాటికాయ ఆనాడున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడ్డగోలుగా కరెంట్ చార్జీలు పెంచిండు. తెల్లారే నేనొక ఉత్తరం రాసిన. నీ కరెంట్ చార్జీల పెంపుదల వాపసు తీసుకో. లేకపోతే ఈ సమైక్య రాష్ట్రంలో మాకు న్యాయం జరుగదని నేను తెలంగాణ ఉద్యమానికి పోవాల్సి వస్తదని చెప్పిన. ఆయన తీసుకోలేదు. కొంతమంది రైతులు పోరాటానికి హైదరాబాద్‌కు వస్తే పట్టపగలు 11:30 గంటలకు విచ్చలవిడిగా కాల్చి చంపేస్తే ముగ్గురు రైతులు అక్కడికక్కడే చనిపోయారు. ఇక లాభం లేదు. ఆ తర్వాత నిర్ణయం తీసుకున్నం. ఎదురు తిరిగితే వీళ్లు కాల్చి చంపారు. జెండా ఎత్తడం తప్ప మార్గం లేదని చెప్పి ఆనాడు తెలంగాణ ఉద్యమానిక శ్రీకారం చుట్టినం. వెంబడి ఎవరు వచ్చినా రాకున్న ఆరే ప్రజలున్నరు.. యువకులున్నరు అని బయలు దేరిన అని కేసీఆర్ అన్నారు.

# చివరి దశలో అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్ 'పురుష

:'పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు

సరస్వతి బత్తుల సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద బత్తుల కోటేశ్వరరావు నిర్మించిన చిత్రం 'పురుష:'. ఈ సినిమాతో పవన్ కళ్యాణ్ బత్తుల తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ మూవీకి వీరు వులవల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ బత్తుల, సప్తగిరి, కసిరెడ్డి రాజ్‌కుమార్, రాయంచ కొక్కుర, విషిక, హాసిని సుధీర్, అనంత్ శ్రీరామ్, వెన్నెల కిషోర్ పాత్రలు హైలెట్ కానున్నాయని సమాచారం. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, టీజర్, గ్లింప్స్ అన్నీ కూడా సినిమాపై అంచనాల్ని అమాంతం పెంచేశాయి.ఔఅవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇప్పటికే బయటకు వచ్చిన కంటెంట్ ట్రేడ్ వర్గాల్లో హైప్‌ను క్రియేట్ చేసింది. పాటలు అయితే యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచాయి. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు చివరి దశలో ఉన్నాయి. సమ్మర్ కానుకగా ఈ సినిమాని మే నెలలో రిలీజ్ చేయాలని ప్లాన్స్ చేస్తున్నారు. ఫ్యామిలీ అంతా కలిసి చూడదగ్గ కామెడీ కమర్షియల్ ఎంటర్టైనర్‌గా 'పురుష:' రూపొందుతోంది. ఈ మూవీకి శ్రవణ్ భరద్వాజ్ సంగీతాన్ని అందిస్తున్నారు. సతీష్ ముత్యాల కెమెరామెన్‌గా, కోటి ఎడిటర్‌గా పని చేస్తున్నారు. నటీనటులు : పవన్ కళ్యాణ్ బత్తుల, సప్తగిరి, కసిరెడ్డి రాజ్‌కుమార్, రాయంచ కొక్కుర, విషిక, హాసిని సుధీర్, అనంత్ శ్రీరామ్, వెన్నెల కిషోర్ తదితరులు సాంకేతిక సిబ్బంది బ్యానర్: కళ్యాణ్ ప్రొడక్షన్స్ సమర్పణ : సరస్వతి బత్తుల నిర్మాత: బత్తుల కోటేశ్వరరావు దర్శకుడు: వీరు వులవల సంగీత దర్శకుడు:




శ్రవణ్ భరద్వాజ్ సినిమాటోగ్రఫీ: సతీష్ ముత్యాల ఎడిటర్: కోటి ఆర్ట్ డైరెక్టర్: రవిబాబు దొండపాటి సాహిత్యం: అనంత్ శ్రీరామ్ పీఆర్వో: సాయి సతీష్

# బోరిగామలో బెల్ట్ షాపులు, తెల్ల కల్లు విక్రయాల బంద్

నిలిపివేతకు గ్రామ పంచాయతీ తీర్మానం

ఇచ్చోడ ఏప్రిల్ 20, (అక్షర రేఖ) : ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని బోరిగామ గ్రామపంచాయతీ పరిధిలో మద్యం బెల్ట్ షాప్ లు, తెల్ల కల్లు విక్రయాల ను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ఆసిఫ్ ఖాన్ ప్రకటించారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాభివృద్ధికి, ప్రజల ఆరోగ్యానికి ఆటంకంగా మారిన బెల్ట్ షాప్ లు, తెల్ల కల్లు దుకాణాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. గ్రామాల్లో బెల్ట్ దుకాణాల వల్ల సామాన్య ప్రజలు, ముఖ్యంగా కూలీలు కష్టపడి సంపాదించిన డబ్బును మద్యానికి తగలేస్తున్నారని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. అనేక కుటుంబాలు ఆర్థికంగా చితికిపోవ డమే కాకుండా, గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు. యువత కూడా ఈ అలవాట్లకు బానిసలై తమ





భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, అందుకే గ్రామ శ్రేయస్సు దృష్ట్యా తెల్ల కల్లు, బెల్ట్ షాపులను అరికట్టాలని గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు స్పష్టం చేశారు. నేటి నుంచి గ్రామంలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయించినా లేదా తెల్ల కల్లు అమ్మకాలు చేపట్టినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హెచ్చరించారు. అక్రమ విక్రయదారులకు భారీ జరిమానాలు విధించడంతో పాటు పోలీసు, ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించి చట్టపర మైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామస్తు లందరూ, ముఖ్యంగా మహిళలు, యువత జేపీ నిర్ణయానికి సహకరించి బోరిగామను మద్యపాన రహిత గ్రామంగా మార్చేందుకు తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సమానత్వానికి మార్గదర్శి బసవేశ్వరుడు


మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్



**జగిత్యాల, ఏప్రిల్20, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** మహాత్మా బసవేశ్వర గారి 893వ జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంప్ చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ పుష్పాంజలి ఘటించారు.మున్సిపల్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బసవేశ్వరుడు సమానత్వం, సామాజిక న్యాయం, శ్రమకు గౌరవం వంటి విలువలను సమాజానికి అందించిన మహానుభావుడని పేర్కొన్నారు. 12వ శతాబ్దంలోనే సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు. అనుభవ మండపం ద్వారా ప్రజాస్వామ్యానికి పునాది వేసి, మహిళలకు సమాన హక్కులు కల్పించడంలో ఆయన చూపిన మార్గం నేటికీ ప్రేరణగా నిలుస్తుందని అన్నారు.బసవేశ్వరుని ఆశయాలను కొనసాగిస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని చైర్‌పర్సన్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు నందయ్య, కౌన్సిలర్లు జుంబర్తి గంగలక్ష్మి రాజ్‌కుమార్, మూలస్థం లావణ్య మహేష్, బైర్నీని భాగ్య, గోపి, సిరిపురం శ్రీలత శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ స్పందన, నాయకులు గాజుల రాజేందర్, బండ శంకర్, వీరశైవ సమాజ అధ్యక్షులు కంది కైలాసం మరియు అడ్డగూరి నాగేంద్ర, సూరం వీరయ్య, అంగడిమతం చరణ్ అయ్యవారు, గుంటి నిరంజన్, తదితరులు, వీరశైవ సభ్యులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## మహాత్మ శ్రీ బసవేశ్వరుని ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి...

బిసి అభివృద్ధి అధికారి జ్యోతి



**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఏప్రిల్ -20:** మహాత్మ శ్రీ బసవేశ్వరుని ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి.జ్యోతి అన్నారు. కలెక్టరేట్ లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మహాత్మా శ్రీ బసవేశ్వరుని జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులతో కలిసి పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేసి బసవేశ్వర చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జీవీ కృష్ణారావు, ఎం.నందిని, ఆర్.భాగ్యమ్మ, బి.నరేష్ కుమార్, బి.భార్గవ్, ఆర్. భరణి, రాజేంద్ర ప్రసాద్, కె.కోటేశ్వరరావు, జికేవి బలరాంశ్రీ, బి.సాయి విజయ్, బీసీ కుల సంఘ నాయకులు మహాత్మ శ్రీ బసవేశ్వర విశిష్టతను, వారి జీవిత ఆశయాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## నెరేళ్ల లో ఘనంగా హిందూ సమ్మేళనం



**జగిత్యాల, ఏప్రిల్ 20, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని నెరేళ్ల గ్రామంలో ఆదివారం రోజున "హిందూ సమ్మేళనం" కన్నుల పండుగ గా జరిగింది. నెరేళ్ల గ్రామ హిందు బస్తి సమేళనం వారి, ఆర్ ఎస్ ఎస్ నెరేళ్ల వారి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమం హిందూ సమాజం యొక్క ఐక్యతను, సంస్కృతిని చాటిచెప్పేలా సాగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు, హిందూ బంధువులతో ప్రాంగణమంతా కాషాయమయమై ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సంస్కృతే మన జీవనం శ్రీ శ్రీ శ్రీ విశాఖ తీర్థ స్వామి ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హిందూ ధర్మం కేవలం ఒక మతం కాదని, అది ఒక ఉన్నతమైన జీవన విధానమని పేర్కొన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే మార్గదర్శకాలని, ఆధ్యాత్మికత ద్వారానే మానసిక ప్రశాంతత, సామాజిక ఐక్యత సాధ్యమని" స్వామి వారు పిలుపునిచ్చారు. జాతి ఐక్యతతోనే దేశాభివృద్ధి అని భానుచెందేర్ ప్రధాన వక్తగా విచ్చేసి తన ధార్మిక ప్రసంగంతో అందరినీ ఉత్తేజపరిచారు. దేశం అభివృద్ధి పథంలో పయనించలంటే హిందువులందరూ కులమతాలకు అతీతంగా ఏకతాటిపైకి రావాలి. హిందూ సమాజం ఎంత పటిష్టంగా ఉంటే దేశం అంత సురక్షితంగా ఉంటుంది అని ఆయన స్పష్టం చేశారు. హనుమాన్ చాలీసా పారాయణం వల్ల వ్యక్తిలో ధైర్యం, క్రమశిక్షణ వంటి ఉన్నత గుణాలు పెంపొందుతాయని ఆయన వివరించారు.మండలంలోని గ్రామ గ్రామం నుండి హిందూ బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.రానున్న రోజుల్లో ప్రపంచమంతా హిందుత్వం వైపు, భారతీయ ధర్మం వైపు చూస్తుందని వక్తలు ధీమా వ్యక్తం చేశారు.గ్రామస్తులు పకడ్బందీ ఏర్పాట్లు, ప్రజల భాగస్వామ్యంతో నెరేళ్ల గ్రామం హిందూ సమ్మేళనం చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతమైంది. చివరగా జ్యోత్స్న మాట్లాడుతూ ఐక్యమత్యమే మహాబలమని, హిందూ సమాజం యొక్క శక్తిని చాటిచెప్పే ఇలాంటి సమ్మేళనాలు గ్రామీణ స్థాయిలో మరింత చైతన్యాన్ని నింపుతాయని అని అన్నారు ఈ హిందు సమ్మేళన సబ విజయవంతం చేసినందుకు నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.

## సమ్మర్ డ్యాన్స్ క్యాంప్ ను ప్రారంభించిన టౌన్ సిఐ రామకృష్ణ గౌడ్...



**జమ్మికుంట ఏప్రిల్ 20 (అక్షర రేఖ) జమ్మికుంట.** స్కూల్స్ కాలేజీలు వేసవి సెలవుల సందర్భంగా ఆశిష్ స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో సమ్మర్ డాన్స్ క్యాంపును జమ్మికుంట పట్టణంలోని కృష్ణ కాలనీలో సోమవారం టౌన్ సిఐ రామకృష్ణ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఆశిష్ స్కూల్ ఆఫ్ డాన్స్ అధినేత బూడిద ఆశిష్ రంగంలో వందలాది సినిమాలకు అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ గా పనిచేసిన గొప్ప అనుభవం ఉందని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థిని, విద్యార్థులు వేసవి సెలవులను వేసవి బావులలో ఈతలకు ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని, మొబైల్ ఫోన్స్ ఆకర్షితులు కాకుండా సన్మార్గంలో వెళ్లేందుకు క్రమశిక్షణతో కూడిన చదువుతో పాటు డాన్స్ కళ స్నేహభావాన్ని పెంపొందించడానికి శారీరక మానసిక ఉల్లాసానికి డ్యాన్స్ దోహదపడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అతిథులు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) శీలం శ్రీను (27వ వార్డ్ కౌన్సిలర్ ) సాయిని రవి (టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్) సుంకరి రమేష్ (పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు) చింపు రమ (12వ వార్డ్ కౌన్సిలర్ ) దిడ్డీ రాము కుతడి తిరుపతి (18వ వార్డ్ కౌన్సిలర్ ) గడ్డం దిక్షీత్ వడ్లకొండ రమేష్ పాతకాల ప్రవీణ్ ఇమ్మడి సతీష్ మంద వేణు దొడ్డె సదానందం తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ లబ్ధిదారుల గృహప్రవేశం ఘనంగా లబ్ధిదారులకు బట్టలు అందజేసిన మాజీ జడ్పీటీసీ తీగల తిరుమల్

గౌడ్, సర్పంచ్ ఐరేని నర్సయ్య



**దోమకొండ..ఏప్రిల్ 20.(అక్షర రేఖ న్యూస్:)** దోమకొండ మండల కేంద్రంలో సోమవారం ఇద్దరికి ఇందిరమ్మ పథకం కింద నిర్మించిన నూతన గృహంలో లబ్ధిదారులు పెద్ది రేవంతి -చందు, పిన్నమ్ మాధవి -రాజు దంపతులకు గృహప్రవేశం శుభకార్యాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఐరేని నరసయ్య, మాజీ జడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల గౌడ్ హాజరై దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బట్టలను అందజేసి ఆశీర్వదించారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సహకారంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి, పేదలకు గూడు సౌకర్యం కల్పించామని నాయకులు తెలిపారు. గ్రామంలో ఈ గృహప్రవేశం కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్లపు అంజలి, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, పెద్ది రేవతి చందు, కుమ్మరి రాజు, షమ్మీ, నయీం,రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా మహాత్మ బసవేశ్వరుని జయంతి



**జగిత్యాల, ఏప్రిల్20, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల కలెక్టరేట్‌లో 2026 ఏప్రిల్20 సోమవారం రోజున తత్వవేత్త, సామాజిక సంస్కర్త మహాత్మ బసవేశ్వర (బసవన్న) జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ 12వ శతాబ్దపు తత్వవేత్తగా బసవేశ్వరుడు సమానత్వాన్ని బోధించారని, అనునభవ మంటపం స్థాపించారని అన్నారు. కుల, లింగ, వర్ణ విభేదాలను వ్యతిరేకించిన మహాత్మా బసవేశ్వరుని తత్వాలు దేశవ్యాప్తంగా ప్రభావం చూపాయని అన్నారు. సమాజంలో అహింస ద్వారా సమాజానికి మంచి మార్గాన్ని ఎన్నుకొని జీవించేలా బసవేశ్వడు బోధనలు చేశాడని గుర్తు చేశారు. సమానత్వం, సత్యం, న్యాయం వంటి మహోన్నత విలువలను మన జీవన విధానంగా మార్చాలని బోధించిన మహానుభావుడు బసవన్న అట్టడుగు వర్గాల ప్రజలు ఉన్నతంగా జీవించేవిధంగా బసవేశ్వరుడు బరోసా కల్పించాడన్నారు. సమాజ హితం కోసం పాటుబడిన బసవేశ్వరుడి మార్గంఅందరికి ఆచరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్, జిల్లా బి.సి వెల్ఫేర్ అధికారి జి. సునీత, జిల్లా స్థాయి అధికారులు, వివిధ స్థాయిల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.ం

## మురగన్ చికెన్ షాప్ ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఏప్రిల్ 20** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 24 వ వార్డు చిన్న తండా నందు నూతనంగా ఏర్పాటు చేసిన మురగన్ చికెన్ సెంటర్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపి నాణ్యమైన చికెన్ ప్రజలకి అందించి వ్యాపారం లో అభివృద్ధి చెందాలని కోరుకున్న 24 వ వార్డు కౌన్సిలర్ బానోత్ భాస్కర్ నాయక్ , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, అజ్మీరా అశోక్ నాయక్ .ఈ సందర్బంగా వారితో పాటు లక్ష్మణ్, కృష్ణ,భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబు నాయుడు జన్మదినం పురస్కరించుకుని చలివేంద్రం ప్రారంభం



నక్క రంజిత్ గౌడ్, తెలుగుదేశం పార్టీ "తెలుగు యువత" రాష్ట్ర నాయకులు చేతుల మీదుగా ప్రారంభం" ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో హయత్ నగర్ ఆనంద్ నగర్ లో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా చలివేంద్రం నక్క రంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించాము ఈ సందర్భంగా రంజిత్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న మహోన్నత వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు ఆయన జన్మదినం సందర్భంగా బాటసారులకు చల్లటి మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించాము తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పూర్వ వైభవం తీసుకురావడానికి మా వంతు కృషిగా పనిచేస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు ఈ కార్యక్రమం లొ మరాఠీ బిక్షపతి వివేరా హాస్పిటల్ చైర్మన్ ఉపేందర్ గౌడ్ ,నాగబాబు , కంచి ధర్మ తేజ గౌడ్ ,పూర్ణచంద్రరావు, కృష్ణ చౌదరి, వెంకటరావు, సుబ్బారావు, నారాయణ, నరసింహ, రాజేష్ నాయక్, సునీల్, శోభనాయక్, భాస్కర్ నాయక్, నరసింహ చారి, నరసింహ యాదవ్, ఉప్పరి సంతోష్ ,అశోక్ నాయక్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ (బీ) హాస్టల్లో సంక్షేమ వారోత్సవాలు ఘనంగా ప్రారంభం





**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఏప్రిల్ 20** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల యాక్షన్ ప్లాన్) లో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సంక్షేమ వారోత్సవాలు" కార్యక్రమం ఈరోజు ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్‌బి లో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ గీతాన్ని ఆలపించి, సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ మరియు పోస్టర్లను చూపిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాలు మరియు హాస్టల్ అభివృద్ధి చర్యలపై విద్యార్థులతో సమగ్రంగా చర్చించారు. అలాగే వారం రోజులపాటు నిర్వహించనున్న వివిధ కార్యక్రమాల వివరాలను విద్యార్థులకు తెలియజేశారు. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత, శానిటేషన్ మరియు పర్యావరణ పరిరక్షణ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్విరాన్మెంటల్ & శానిటేషన్ ఇంజనీర్ ఎం. శ్రీనివాసరావు ని ముఖ్య అతిథిగా ఆహ్వానించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో తమ బాధ్యతను గుర్తించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రతిరోజు రెండు పూటలా స్నానం చేయాలని, భోజనం చేసే సమయంలో చేతులను సబ్బుతో గాని, లిక్విడ్ తో గాని పరిశుభ్రంగా కత్తిరించుకోవాలని, నెలకు ఒకసారి హెయిర్ కటింగ్ చేపించుకోవాలని, టాయిలెట్స్ కి వెళ్ళినప్పుడు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని, చర్మవ్యాధులు రాకుండా బట్టలు శుభ్రంగా ఉతికి ఆరబెట్టుకోవాలని, ఇలా వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తే ఎలాంటి అనారోగ్యాలకు లోను కాకుండా ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి సిబ్బంది నరేష్, వెంకన్న, శంకర్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపూర్ లో మహాత్మ జ్యోతి పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల (బాలుర) పాఠశాలను సందర్శించిన సీఈఓ గౌతమ్‌రెడ్డి




**రాయికల్ మండలం, అల్లీపూర్ గ్రామం ఏప్రిల్20 అక్షర రేఖ న్యూస్** 99 ప్రజల పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా అల్లీపూర్ గ్రామంలో మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బీ.సీ సంక్షేమ గురుకుల (బాలుర) పాఠశాలను సీఈఓ గౌతమ్‌రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన సౌకర్యాలను, వంట సామాగ్రి నాణ్యతను,శౌచాలయం ఆయన పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, గ్రామ ఇన్‌ఛార్జ్ సెక్రెటరీ శ్రీహరి, 8వ వార్డ్ మెంబెర్ అనుమల్ల రాజ్‌కుమార్, కారోబార్ రాజేందర్ మహాత్మ జ్యోతి పూలే ప్రిన్సిపాల్ స్వప్నకుమారి, అసిస్టెంట్ ప్రిన్సిపల్ గంగ ప్రసాద్, డిప్యూటీ వార్డెన్ కిషోర్, హెల్త్ సూపర్వైజర్ నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.ం

## బి.ఎన్.రెడ్డి నగర్‌లో ఘనంగా 'రీలైఫ్ న్యూరో రిహాబిలిటేషన్ సెంటర్' ఘనంగా ప్రారంభం



బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధి సాగర్ కాంప్లెక్స్, శ్రీపురం కాలనీలో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన 'రీలైఫ్ న్యూరో రిహాబిలిటేషన్ సెంటర్' సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బాలు నాయక్, కుందూరు జయవీర్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు ఆసుపత్రిలోని అత్యాధునిక ఫిజియోథెరపీ యూనిట్, గైట్ ట్రైనింగ్ సిస్టమ్స్ మరియు న్యూరో కేర్ విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. పక్షవాతం, వెన్నెముక గాయాలు మరియు మెదడు సంబంధిత సమస్యలతో బాధపడే వారు తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడానికి ఇలాంటి ప్రత్యేక పునరావాస కేంద్రాల అవసరం ఎంతో ఉందన్నారు. అత్యాధునిక టెక్నాలజీని సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్వాహకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "న్యూరో సంబంధిత సమస్యలతో బాధపడే రోగులు శారీరక ఇబ్బందులతో పాటు మానసిక వేదనకు గురవుతుంటారు. కేవలం మందులతోనే కాకుండా, ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ మరియు ఆక్యుపేషనల్ థెరపీ వంటి సమగ్ర చికిత్సల ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, ఎవరిపై ఆధారపడకుండా వారి పనులు వారు చేసుకునేలా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. అనుభవజ్ఞులైన నిపుణుల పర్యవేక్షణలో 24 గంటల నర్సింగ్ సదుపాయంతో పాటు హోమ్ కేర్ సేవలను కూడా అందిస్తున్నాం" అని తెలిపారు. ఈ సెంటర్‌లో పక్షవాతం (స్ట్రోక్), పార్కిన్సన్స్, మరియు వెన్నెముక గాయాల బాధితులకు తక్కువ కాలంలోనే కోలుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో చికిత్స అందించనున్నట్లు యాజమాన్యం వెల్లడించింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్య నిపుణులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## స్కిన్ హీల్ మల్టీ స్పెషాలిటీ కేర్ క్లినిక్ ప్రారంభోత్సవంలి

డాక్టర్ శ్రీను చంద్రాస్ ఎండి గోల్డ్ మెడలిస్ట్‌లి

డాక్టర్ సత్యనారాయణ రావెళ్లలి



**ఎల్బీనగర్, ఏప్రిల్ 20 , (అక్షర రేఖ ప్రతినిధి)** నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ ప్రాంతంలో స్కిన్ హిల్ మల్టీ స్పెషాలిటీ కేర్ క్లినిక్ ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ శ్రీను చంద్రాస్ మాట్లాడుతూ చర్మం మరియు జుట్టు సమస్యల కోసం సాధారణ చికిత్సలలో అన్ని రకాలుగా అడ్వాన్సగా మన స్కిన్ క్లినిక్ అందించబడునని అన్నారు మనకు లేజర్ యాంటీ మేజిక్ విధానాలు బొల్లి మరియు మంగు మచ్చల నివారణ ట్రీట్మెంట్స్ చక్కటి హెయిర్ పి ఆర్ పి జి ఎఫ్ జి ట్రాన్స్ఫర్ లేషన్ చేయబడునని ఈ సందర్భంగా అన్నారు ఇంత చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నూతన టెక్నాలజీతో రూపొందుకున్న క్లినిక్ ప్రతి ఒక్కరు సంప్రదించాలని ఈ సందర్భంగా అన్నారు పెరాక్సైడ్ మొటిమలకు మరియు ౹ా౹ా థెరపీ జుట్టు పెరుగుదలకు వంటివి ఉన్నాయి. ఆరోగ్యకరమైన చర్మం కోసం చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించి, యాంటీబయాటిక్స్, లేజర్ థెరపీ లేదా ప్రిస్క్రిప్షన్ క్రీమ్‌లను డాక్టర్ సలహా మేరకు ఉపయోగించుకోవచ్చు అని అన్నారు ముఖ్యమైన చర్మ సౌందర్యం జుట్టు మరియు చర్మంపై ఎరుపు రంగును తగ్గించటానికి అన్ని రకాల ట్రీట్మెంట్ మా వద్ద ఉన్నాయని వారన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ రావుల డాక్టర్ వెంకటరమణ రావుల డాక్టర్ మహాలక్ష్మి రావుల సిబ్బంది స్నేహితులు బంధువులు తదితరులు పాల్గొన్నారు

## ఓటమి గెలుపుకు నాంది...



**దోమకొండ -ఏప్రిల్ 20 (అక్షర రేఖ న్యూస్:)** ఓటమి గెలుపుకు నాంది అని క్రీడా నైపుణ్యత పెంచుకోవడానికి మానసిక ఆలోచనను ప్రేరేపిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అబ్రవైన స్వామి అన్నారు గత మూడు రోజులుగా దోమకొండ మండల స్థాయిలో జరిగిన క్రికెట్ టోర్నీలో విజేతలుగా నిలిచిన వారికి స్పాన్సర్ చేసి బహుమతులు సోమవారం అందజేశారు విన్నర్ గా దోమకొండకు చెందిన ఛాంపియన్ టీం అలాగే దోమకొండకు చెందిన వారియర్ టీం రన్నర్ గా విజయం సాధించాయి ఈ టోర్నీలో మొత్తం పది టీంలు పాల్గొనగా నిర్వాహకులు మహేష్ సుమంత్ వంశీ టీమ్లకు కావలసిన ప్రోత్సాహకాలు అందించారు ఈ కార్యక్రమంలో ముత్యంపేట్ సర్పంచ్ ఆశ బోయిన అక్షర శ్రీనివాస్ మాజీ మార్కెట్ చైర్మన్ కుంచాల శేఖర్ అబ్రబోయిన రాజు అంకత్ నర్సింలు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు..

ఎంపీడీవో శ్రీధర్ రాజు, సర్పంచ్ భూక్యా కాళోజీ

చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన

సర్పంచ్ భూక్యా కాళోజీ, ఉప సర్పంచ్, అభినందించిన గ్రామస్తులు..



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ ఏప్రిల్ 20 తల్లాడ** తల్లాడ మండల పరిధిలోని తెలగవరం గ్రామంలో ఉప సర్పంచ్ సిలువేరు నరసింహారావు ఆధ్వర్యంలో రాములోరి గుడి వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఏ. శ్రీధర్ రాజు, తెలగవరం గ్రామం సర్పంచ్ భూక్యా కాళోజీ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమీపంలో ప్రజల దాహాన్ని తీర్చేందుకు వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు. వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని ప్రస్తుతం ఎండలు అత్యధికంగా ఉండటంతో ప్రజలకు చల్లని నీటిని అందించేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి నిర్ణయమని చెప్పారు.ప్రజలు ఎండలో తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయడానికి దాతలు కూడా ముందుకు రావాలి గ్రామంలో యువత కూడా జాగ్రత్తలు తీసుకుంటూ సేవా కార్యక్రమంలో ముందు ఉండాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, శ్రీనివాసరావు ,వారాల అజయ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ వెంకటరామారావు, మహేంద్ర, డీలర్ నరసింహరావు, ఏసు, నాగు, బద్దు,గాంధీ పంచాయతీ సిబ్బంది. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎన్ రెడ్డి నగర్‌లో "రీ లైఫ్ న్యూరో రిహాబిలిటేషన్ సెంటర్" ఘన ప్రారంభం



**ఎల్ బి నగర్, ఏప్రిల్ 20,(అక్షర రేఖ ప్రతినిధి)** బి.ఎన్ రెడ్డి నగర్ సాగర్ కాంప్లెక్స్ శ్రీపురం కాలనీలో "రీ లైఫ్ న్యూరో రిహాబిలిటేషన్ సెంటర్"ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రాంతీయంగా విశేష స్పందనను పొందింది. ఈ సెంటర్‌ను మేనేజింగ్ డైరెక్టర్స్ దొండేటి పార్థ రెడ్డి, మంచిరెడ్డి తరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఆధునిక సౌకర్యాలతో న్యూరో సంబంధిత వ్యాధులకు సమగ్ర చికిత్స అందించాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, న్యూరో రిహాబిలిటేషన్ వంటి సేవలు ప్రజలకు అత్యంత అవసరమని, ఈ సెంటర్ ద్వారా బాధితులకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్స్ మాట్లాడుతూ, నిపుణులైన వైద్యులు, ఆధునిక పరికరాలతో రోగులకు ఉత్తమ సేవలు అందిస్తామని తెలిపారు. న్యూరో కార్డియాక్ ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ వంటి విభాగాల్లో సమగ్ర చికిత్స అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు శంకర్ పల్లి పట్టణంలోని పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేత..

**మండల ట్రాన్స్కో ఏఈ. ప్రదీప్ కుమార్..**

**శంకర్ పల్లి;** శంకర్ పల్లి పట్టణంలోని విద్యుత్ తీగలను తగులుతున్న చెట్ల కొమ్మలు కత్తిరింపు, వివిధ పనుల కారణంగా శంకర్ పల్లి సెక్షన్ పరిధిలోని విద్యుత్ సరఫరా నిరుపవేయబడుతుందని మండల ట్రాన్స్కో ఏ ఈ ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఉదయం11:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పట్టణంలోని అయ్యప్ప రెడ్డి గూడ కాలనీ, సాయి కాలనీ, దండు వెంచర్, మల్లారెడ్డి వెంచర్, హనుమాన్ నగర్, చేవెళ్ల రోడ్డు కమర్షియల్ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. కాగా మూడు గంటల నుండి ఐదు గంటల వరకు హైదరాబాదు రోడ్డు కమర్షియల్ ఏరియా, ఎస్ఎం కాలనీ, మైనారిటీ కాలనీ,

## అశ్వారావుపేటలో "కలికలు" పుస్తకావిష్కరణ

లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారెలి

20.04.2026 – సోమవారం




**అశ్వారావుపేట (అక్షరరేఖ) ఏప్రిల్ 20** అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో విద్యా అభివృద్ధి కోసం గౌరవ ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ గారు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే రూపొందించిన "కలికలు" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు అనంతరం ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను ఎమ్మెల్యే గారు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు అత్యవసర వైద్య చికిత్సల సమయంలో ఆర్థిక ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు ప్రజల సంక్షేమం అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రభుత్వానికి ముఖ్యమని నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు గారు, మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ గారు, తుమ్మా రాంబాబు గారు, జూపల్లి ప్రమోద్ గారు, కోలా లక్ష్మీనారాయణ గారు, మండల విద్యాశాఖ అధికారి ప్రసాదరావు గారు, కాంప్లెక్స్ హెచ్‌ఎం లు హరిత గారు, షహీనాబేగం గారు కొండలరావు గారు వీరేశ్వరరావు గారు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్కిన్ హీల్ మల్టీ స్పెషాలిటీ కేర్ క్లినిక్ ప్రారంభోత్సవం




డాక్టర్ శ్రీను చంద్రాస్ ఎండి గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ సత్యనారాయణ రావుల నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ ప్రాంతంలో స్కిన్ హిల్ మల్టీ స్పెషాలిటీ కేర్ క్లినిక్ ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ శ్రీను చంద్రాస్ మాట్లాడుతూ చర్మం మరియు జుట్టు సమస్యల కోసం సాధారణ చికిత్సలలో అన్ని రకాలుగా అడ్వాన్సగా మన స్కిన్ క్లినిక్ అందించబడునని అన్నారు మనకు లేజర్ యాంటీ మేజిక్ విధానాలు బొల్లి మరియు మంగు మచ్చల నివారణ ట్రీట్మెంట్స్ చక్కటి హెయిర్ పి ఆర్ పి జి ఎఫ్ జి ట్రాన్స్ఫర్ లేషన్ చేయబడునని ఈ సందర్భంగా అన్నారు ఇంత చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నూతన టెక్నాలజీతో రూపొందుకున్న క్లినిక్ ప్రతి ఒక్కరు సంప్రదించాలని ఈ సందర్భంగా అన్నారు పెరాక్సైడ్ మొటిమలకు మరియు పి ఆర్ పి థెరపీ జుట్టు పెరుగుదలకు వంటివి ఉన్నాయి. ఆరోగ్యకరమైన చర్మం కోసం చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించి, యాంటీబయాటిక్స్, లేజర్ థెరపీ లేదా ప్రిస్క్రిప్షన్ క్రీమ్‌లను డాక్టర్ సలహా మేరకు ఉపయోగించుకోవచ్చు అని అన్నారు ముఖ్యమైన చర్మ సౌందర్యం జుట్టు మరియు చర్మంపై ఎరుపు రంగును తగ్గించటానికి అన్ని రకాల ట్రీట్మెంట్ మా వద్ద ఉన్నాయని వారన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ రావుల డాక్టర్ వెంకటరమణ రావుల డాక్టర్ మహాలక్ష్మి రావుల సిబ్బంది స్నేహితులు బంధువులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించవద్దు

**ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే భూములు సేకరించాలి**

**గడ్డ పోతారం పరిధిలో నూతన ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటుకు కసరత్తు**

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం**



**పటాన్ చెరు :** ప్రజలకు అత్యంత ఆవశ్యకమైన తాగునీరు సరఫరా, నిరంతర విద్యుత్ పంపిణీ, పారిశుధ్యం అంశంలో అలసత్వం వహించ వద్దని, నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలని ఆయా శాఖల ఉన్నత అధికారుల కు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. సోమవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో అమీన్పూర్, పటాన్ చెరు బల్దియా డిప్యూటీ కమిషనర్లు, ఆయా మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ చైర్మన్లు, విద్యుత్, నీటిపారు దల, పిసిబి, జాతీయ రహదారులు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల, జల మండలి, పరిశ్రమలు, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులతో వివిధ అంశాలపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, నిర్దేశించిన సమయంలో తాగునీరు పంపిణీ చేయాలని సూచించారు. లో వోల్టేజి సమస్యలు తలెత్తకుండా విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఐదు మున్సిపాలిటీలకు మంజూరైన 75 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు అతి త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపా రు. జిహెచ్ఎంసి పరిధిలోని 9 డివిజన్ల పరిధిలో కొనసాగు తున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వంతో చర్చించి మరిన్ని నిధులు కేటాయించ బోతున్నట్లు తెలిపారు. అమీన్పూర్ పరిధిలో 23 కోట్ల రూపాయలతో 55 పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నూతన కాలనీలకు సైతం మంచి నీటిని పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని జలమండలి జిఎం శ్రీనివాస్ కు సూచించారు. నూతన పైపులైన్ల ఏర్పాటు కోసం నిధులు కేటాయించాలని ఇప్పటికే జలమండలి ఎండి అశోక్ రెడ్డికి సైతం విన్నవించడం జరిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మంచినీటి పంపిణీ అంశంలో జాప్యం జరగకూడదని ఆదేశించారు. బల్దియా పరిధిలోని పార్కుల సుందరీకరణ కోసం 10 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని సంబంధిత అధికారులు తెలిపారు. అభివృద్ధి పనుల అంశంలో విద్యుత్, జలమండలి, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శర వేగంగా జరుగుతున్న పట్టణీకరణ మూలంగా ప్రభుత్వ భూముల లభ్యత అత్యంత ఆవశ్యకమని.. ప్రజా ప్రతినిధులు, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను పరిశ్రమలకు కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే జిఎంఆర్ ను కోరారు. ఇందుకు భిన్నంగా పరిశ్రమల పేరుతో ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్, పరిశ్రమలకు కేటాయిస్తే ప్రజా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని నల్తూరులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు కొనసాగుతున్నాయని.. అతి త్వరలో శంకుస్థాపన చేయబోతు న్నట్లు తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 993 సర్వే నెంబర్ లో నవోదయ పాఠశాల ఏర్పాటు కోసం భూమి కేటాయింపు జరిగిందని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఇదే సర్వే నంబర్ లో ఎస్టిపి కోసం కేటాయించిన 10 ఎకరాల భూమిని ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా రద్దు చేయాలని కలెక్టర్ ని కోరనున్నట్లు తెలిపారు. గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని అయ్యమ్మ చెరువు కాలుష్య సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఎస్ టీ పి ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ, జిహెచ్ఎంసి పరిధిలో విలీనమైన గ్రామాలలోని గ్రామ కంఠాల పరిధిలో ఇళ్ల అనుమతుల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ అంశంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కలిసి సమస్యను పరిష్కరిం చాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించ కూడదని, నిధుల కొరత ఉంటే తనను నేరుగా సంప్రదించాలని కోరారు. పటాన్ చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

# ఆలయానికి రెండు లక్షల రూపాయల విరాళం అందించిన తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

**పటాన్ చెరు :** పట్టణం లోని సాయి గణేష్ కాలనీలో నిర్మిస్తున్న శ్రీ ఎల్లమ్మ, పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి 2 లక్షల రూపాయలు విరాళం పటాన్ చెరు తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అందజేశారు. జెపి కాలనీ డివిజన్ పరిధిలోని సాయి గణేష్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఎల్లమ్మ పోచమ్మ తల్లి అమ్మవార్ల ఆలయ నిర్మాణానికి పటాన్ చెరు తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ 2 లక్షల రూపాయల విరాళం అంద జేశారు. ఆయన తోపాటు నందన్ రతన్ ఫ్రైడ్ కాలనీ వాసి వెంకటరమణ తన వంతు సాయంగా 50 వేల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ సాయి గణేష్ నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ తల్లి అమ్మవార్ల ఆలయ నిర్మాణానికి తనవంతు సాయంగా 2 లక్షల రూపాయల విరాళం అందజేయడం జరిగిందని తెలియజేశారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలో ఎన్నో ఆలయాల నిర్మాణాలకు విరాళం అంద జేశారని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావన కలిగి దేవాలయాల నిర్మాణం కొరకు ముందుకు రావాలని మెట్టు కుమార్ యాదవ్ ప్రజలను కోరారు.



# కలిసికట్టుగా పనిచేస్తే కరీంనగర్ అభివృద్ధిని ఆపే నాథుడే ఉండరు

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ :** కలిసికట్టుగా పనిచేస్తే కరీంనగర్ అభివృద్ధిని ఆపే నాథుడే ఉండర ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ అతి త్వరలో గల్లీగల్లీలో గుంతలు పడ్డ రోడ్ల స్థానంలో నూతన రోడ్ల పనులు ప్రారంభిస్తాం.కరీంనగర్ చెరువులను మినీ పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం మురుగు నీరు చెరువుల్లోకి వెళ్లకుండా చర్యలు తీసుకుంటాంకేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి.మేయర్, డిప్యూటీ మేయర్ లతో కలిసి కరీంనగర్ చెరువుల సుందరీకరణ పనులకు శంకుస్థాపన.మూడు చెరువుల పునరుజ్జీవానికి రూ.5.82 కోట్లు విడుదల.పనులు పూర్తయితే అందంగా మారనున్న చెరువులురాజకీయాలు, పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తే కరీంనగర్ లో అభివృద్ధిని అడ్డుకునే నాథుడే ఉండబోరని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో మెయిన్ రోడ్ల నిర్మాణం పూర్తయ్యిందన్నారు. ఇకపై గల్లీ గల్లీలో గుంతలు పడ్డ రోడ్లపై ద్రుష్టి సారించామన్నారు. అతి త్వరలోనే గల్లీల్లో నూతన రోడ్లను నిర్మిస్తామని



వెల్లడించారు. కరీంనగర్ లోని కొత్తపల్లి, తీగలగుట్టపల్లి, రేకుర్తి చెరువులను అమ్రుత్ నిధులతో పునరుద్దరించి మినీ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్ జయశ్రీ, పలువురు బీజేపీ కార్పొరేటర్లతో కలిసి తీగలగుట్టపల్లి, కొత్తపల్లి చెరువుల పునరుద్దరణ పనులకు కేంద్ర మంత్రి బండి సజయ్ శంకుస్థాపన చేశారు. ఆయా చెరువుల చుట్టూ అధికారులు, మేయర్, డిప్యూటీ మేయర్లతో కలిసి కలియ తిరిగారు. అమ్రుత్ 2 కింద విడుదలైన కేంద్ర నిధులతో చేపట్టబోయే పనులపై ఆరా తీశారు. అభివృద్ధిలో కరీంనగర్ దూసుకుపోతోంది. కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే మెయిన్ రోడ్ల నిర్మాణం పూర్తయ్యింది. ప్రస్తుత కార్పొరేషన్ పాలకవర్గమంతా రాజకీయాలకు అతీతంగా గల్లీలో ఉన్న రోడ్లను నిర్మించాలని నిర్ణయించింది. రాజకీయాలకు అతీతంగా కార్పొరేటర్లంతా పని చేస్తుండటం సంతోషంగా ఉంది. ఇదే విధంగా పార్టీలకు, రాజకీయాలు అతీతంగా కలిసి కట్టుగా పనిచేస్తే కరీంనగర్ అభివృద్ధిని ఆపే నాథుడే ఉండరు. కేంద్రం నుండి నిధులు తీసుకొస్తాం. రాష్ట్రం నుండి నిధులు రాబడతాం. తిరుగులేని అభివృద్ధి సాధిస్తాం.

## గచ్చిబౌలిలో అగ్నిప్రమాదం..

**సెల్లార్‌లో షార్ట్ సర్క్యూట్‌తో 15 బైకులు దగ్ధం.!**



**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న టిఎన్జీవో కాలనీలో సోమవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఒక అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించినప్పటికీ, ప్రాణనష్టం తప్పింది.ప్రాథమిక సమాచారం ప్రకారం, అపార్ట్‌మెంట్ సెల్లార్ లోని ఎలక్ట్రికల్ ప్యానెల్ బోర్డులో షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు మొదలయ్యాయి. సెల్లార్‌లో పార్క్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాలకు ఈ మంటలు వేగంగా అంటుకున్నాయి. నిమిషాల వ్యవధిలోనే అపార్ట్మెంట్ అంతా దట్టమైన నల్లటి పొగ కమ్మేసింది. పొగ కారణంగా పై అంతస్తుల్లో ఉన్న నివాసితులు ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అయ్యారు.ఈ అగ్నిప్రమాద ఘటనలో సెల్లార్ లో పార్క్ చేసిన సుమారు 15 ద్విచక్ర వాహనాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. పొగ పీల్చడం వల్ల అపార్ట్మెంట్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు సమాచారం. సమాచారం అందిన వెంటనే గచ్చిబౌలి ఫైర్ స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అపార్ట్మెంట్ లోపల చిక్కుకున్న వారిని అగ్నిమాపక సిబ్బంది రక్షించారు. నిచ్చెనల సాయంతో పై అంతస్తుల నుంచి బాధితులను సురక్షితంగా కిందకు దించారు. అగ్నిమాపక యంత్రాలతో నీటిని చల్లి మంటలు ఇతర ఇళ్లకు వ్యాపించకుండా అదుపు చేశారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అటు అపార్ట్‌మెంట్ వాసులు, ఇటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం పోలీసులు ఆస్తి నష్టంపై అంచనా వేస్తున్నారు.

## బోయిన్ పల్లి మార్కెట్‌లో అనికార వ్యాపారాలకు చెక్

**సికింద్రాబాద్ :** బోయిన్ పల్లి కూరగాయల మార్కెట్ లో మార్కెటింగ్ శాఖ అనుమతులు లేకుండా అనధికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు చేపడతామని బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు గౌడ్ స్పష్టం చేశారు. ఇటీవల చెత్త చెదారంతో మార్కెట్ ప్రాంగణమంతా దుర్గంధం వెదజల్లి రైతులు,హమాలీలు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడానికి అనధికారికంగా వ్యాపారం చేసే వారి సంఖ్య పెరగడమే కారణమని ఆయన అన్నారు. మార్కెట్ కు సంబంధం లేని వ్యక్తులు వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తూ ఇష్ట రీతిగా చెత్తాచెదారాన్ని వ్యర్థాలను వేయడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు మార్కెటింగ్ అధికారులు తన దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వ్యాపారాలు నిర్వహిస్తున్న 39 మంది వ్యాపారస్తులతో ఆయన సమావేశం అయ్యారు. మార్కెట్ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బోయిన్ పల్లి కూరగాయల మార్కెట్ అభివృద్ధి కోసం తాము పాటుపడుతున్నామని చెప్పారు. గత కొంతకాలంగా మార్కెట్లో జరుగుతున్న అక్రమ వ్యాపారాలు తన దృష్టికి వచ్చాయని ఇప్పటికైనా వ్యాపారస్తులు నిబంధనలను బేఖాతరు చేయకుండా చట్టరీత్య వ్యాపారం చేసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో మార్కెట్ యార్డులో అక్రమ వ్యాపారుల ప్రక్షాళన చేపడుతామని వారికి వారం రోజుల గడువు ఇచ్చినట్లు వెల్లడించారు.

## జగిత్యాల సభకు హరీష్ దూరం

**కరీంనగర్ :** బీఆర్ఎస్ కీలక నేతల్లో ఒకరైన ట్రబుల్ షూటర్ మాజీ మంత్రి హరీష్ రావు జగిత్యాల బహిరంగ సభకు అందుబాటులో ఉండటం లేదు. ఆయనతో పాటు బి. వినోద్ కుమార్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఢిల్లీకి వెళ్లారు. నేటి సాయంత్రం ఢిల్లీలో సీనియర్ లాయర్లతో సమావేశమై కొన్ని కీలక అంశాలపై చర్చించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవకతవకలపై విచారణకు ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు తెలంగాణ హైకోర్టులో ఇదివరకే పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. ఏప్రిల్ 8న వెల్లడించాల్సిన తీర్పును హైకోర్టు ఏప్రిల్ 22కు వాయిదా వేసింది. తీర్పు కనుక తమకు వ్యతిరేకంగా ఏం చేయాలి, న్యాయపరంగా ఎలా ముందుకు వెళ్లాలి, సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంపై ఢిల్లీలో సీనియర్ లాయర్లతో చర్చించడానికి హరీష్ రావు ఢిల్లీకి వెళ్లడంతో ఆయన లేకుండా కేసీఆర్, కేటీఆర్ జగిత్యాల సభను నడిపించనున్నారు. ఏడాది తరువాత కేసీఆర్ హాజరై ప్రసంగించనున్న సభకు హరీష్ రావు అందుబాటులో లేకపోవడంపై పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు చర్చించుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలును కేసీఆర్ అస్త్రంగా మార్చుకోను న్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయన బహిరంగ సభలకు దూరంగా ఉంటూ, కొత్త ప్రభుత్వానికి తగిన సమయం ఇచ్చారు. అయితే, ఇప్పుడు దాదాపు రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలన ముగియడంతో, రైతులు, ఇతర వర్గాల ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను ఈ సభ ద్వారా ఎండగట్టాలని బీఆర్ఎస్ భావిస్తోంది. గత ఏడాది వరంగల్ ప్లీనరీ తర్వాత కేసీఆర్ పాల్గొంటున్న భారీ సభ ఇదే కావడంతో, ఆయన దిశానిర్దేశం కోసం పార్టీ శ్రేణులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. జగిత్యాల గడ్డపై కేసీఆర్ నిర్వహించిన సభలన్నీ విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయి. 2001లో పార్టీ ఆవిర్భావం తర్వాత ఇక్కడ జరిగిన తొలి సభతోనే బీఆర్ఎస్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది. అలాగే, 2003లో ధర్మపురిలో కేసీఆర్ చేసిన సింహగర్జనతో అప్పటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వం దిగివచ్చి గోదావరి పుష్కరాలకు నిధులు కేటాయించాల్సి వచ్చింది. ఇలా జగిత్యాల వేదికగా జరిగిన ప్రతి పోరాటం తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపిరిని పోసింది.ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఈ సభ ద్వారా కేసీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. 2004లో ఎంపీగా కేసీఆర్, ఎమ్మెల్యేగా జీవన్‌రెడ్డి పొత్తులో గెలిచిన నేపథ్యం కూడా ఈ జిల్లాకు ఉంది. ఇప్పుడు అదే జిల్లా నుంచి కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు కేసీఆర్ సిద్ధమయ్యారు. జగిత్యాల మినీ స్టేడియంలో జరిగే ఈ సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి భారీగా జనం తరలివచ్చేలా ఇన్‌చార్జులను నియమించి జన సమీకరణ

## హిమయత్ నగర్ శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని సందర్శించిన టిటిడి ఈవో ఎం రవిచంద్ర

**హైదరాబాద్:** హిమయత్ నగర్ శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని టిటిడి ఈవో ఎం. రవిచంద్ర సోమవారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఈవోకు స్థానిక ఎల్.ఏ.సీ. అధ్యక్షులు జి. శంకర్ గౌడ్, అధికారులు సాదర స్వాగతం పలికారు.ఈవో స్వామి వారిని దర్శనం అనంతరం వేద పండితుల వేదాశీర్వచనాలు చేశారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు.ఈ సందర్భంగా ఆలయంలోని టిటిడి సమాచార కేంద్రం, కల్యాణ మండపం, ఎస్వీబీసీ కార్యాలయం, గెస్ట్ హౌస్‌తో పాటు ఆలయ పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. హిమయత్ నగర్, జూబ్లీ హిల్స్ ఆలయాలకు రోజువారీ, వారాంతాల్లో విచ్చేసే భక్తుల సంఖ్యపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు అందిస్తున్న స్వామివారి సేవలు, వాటి ధరలు, కల్యాణ మండపాల నిర్వహణ విధానం, అలాగే స్వామివారి సేవలను ఆన్‌లైన్ ద్వారా మరింత సులభంగా అందించే అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 78 టిటిడి కల్యాణ మండపాలు ఉండగా, అందులో 41 లీజ్ పద్ధతిలో, 37 టిటిడి ఆధ్వర్యంలో నిర్వహణలో ఉన్నట్లు ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులకు త్రాగునీటి సదుపాయం, సౌకర్యవంతమైన క్యూ లైన్లు, అవసరమైన అన్ని ఏర్పాట్లు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశిం చారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా, పవిత్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం శ్రీవారి సేవలో పాల్గొంటున్న సేవకులతో ఈవో మాట్లాడి, రోజువారీ సేవకుల సంఖ్య, వారి సేవా విధానం వంటి అంశాలను తెలుసుకున్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై పోలీసు అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలి

**డిసిఆర్బి డిఎస్పీ.ఏ, బాలాజీ నాయక్**

**వనపర్తి :** సోమవారం ప్రజావాణిలో 12 ఫిర్యాదుల స్వీకరణవనపర్తి ఏప్రిల్ -20: ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 12 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ ఏ, బాలాజీ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై డిఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు.

## మహామాయా బండారం బహిర్గతం ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగం, గృహిణిపై వేధింపులు

**కొత్తగూడెం/ హైదరాబాద్ :** హైదరాబాద్ లో నివాసం ఉంటున్న గోపి కృష్ణ అనే వ్యక్తి ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందడమే కాకుండా, ఓ గృహిణిని లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది.సదరు వ్యక్తి ఇంజనీరింగ్‌లో అన్ని సబ్జెక్టులు ఫెయిల్ అయినప్పటికీ నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగం చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇంకొంత మందికి ఇలానే ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది.బాధిత గృహిణితో పరిచయం పెంచుకుని, తరువాత ఆమెను మానసికంగా వేధించడం ప్రారంభించాడు. ఇంటికి వచ్చి ఆమె భర్త లేని సమయంలో అసభ్యంగా ప్రవర్తించినట్టు ఆరోపణలు ఉన్నాయి. వాట్సాప్ ద్వారా ఫోటోలు పంపిస్తూ, మెసేజ్లు చేస్తూ వేధింపులు కొనసాగించాడని, ఇంతటితో ఆగకుండా బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువులకు మహిళకు సంబందించిన మార్ఫింగ్ ఫోటోలు, మార్పులు చేసిన మెసేజ్లు పంపిస్తూ పరువు నష్టం కలిగించగా బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎఫ్ఐఆర్ నంబర్ 339/2026తేదీ 09-04-2026 నమోదు అయింది. అయినప్పటికీ ఇప్పటివరకు గోపి కృష్ణ పై ఎలాంటి విచారణ జరగకపోవడమే కాకుండా, చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.గోపి కృష్ణ తనకు పోలీస్ వ్యవస్థలో పరిచయాలు ఉన్నాయని చెప్పి, "ఎవరూ ఏం చేయలేరు" అంటూ బాధితురాలిని బెదిరిస్తున్నట్టు సమాచారం. ఈ ఘటనపై స్పందించిన యూత్ ఫోరమ్ ఫర్ డెమోక్రటిక్ రైట్స్ ప్రతినిధి పి. బేబీ, ఫేక్ సర్టిఫికెట్ల ర్యాకెట్‌ను పూర్తిగా వెలికితీసి, గోపి కృష్ణ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బిజినెస్

### రూ.34,200 కోట్ల ఎల్‌పీజీ దిగుమతి తగ్గించొచ్చు

**20% డీఎంఈ కలిపితే**

**ఈవై-పార్థెనాన్, న్యూఎరా నివేదిక**




**దిల్లీ:** బొగ్గు గ్యాసిఫికేషన్ ద్వారా ఉత్పత్తి చేస్తున్న డైమిథైల్ ఈథర్ (డీఎంఈ)ను వంటగ్యాస్ (ఎల్‌పీజీ)లో 20% కలపడం ద్వారా.. ఏటా దాదాపు 6.3 మిలియన్ టన్నుల ఎల్‌పీజీ దిగుమతులను తగ్గించొచ్చని తాజా నివేదిక ఒకటి వెల్లడించింది. దీని వల్ల ఏటా 4.04 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.34,200 కోట్లు) విదేశీ మారకపు ద్రవ్యం ఆదా అవుతుందని అంచనా వేసింది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా మన దేశానికి ఎల్‌పీజీ సరఫరాల్లో ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో, ఈ నివేదిక ప్రాధాన్యత సంతరించుకుంది. 'కోల్ గ్యాసిఫికేషన్ ఫర్ ఎనర్జీ అండ్ కెమికల్ సెక్యూరిటీ' పేరిట ఈవై-పార్థెనాన్, న్యూఎరా క్లీన్‌టెక్ సొల్యూషన్ ఈ నివేదికను వెలువరించాయి. బొగ్గు గ్యాసిఫికేషన్, సహజవాయువు నుంచి హైడ్రోజన్‌ను విడదీసే, బయోమాస్ గ్యాసిఫికేషన్ ప్రక్రియల్లో స్వచ్ఛ ఇంధనమైన డీఎంఈని ఉత్పత్తి చేస్తారు. దిగుమతి చేసుకునే ఎల్‌పీజీకి ఇది ప్రత్యామ్నాయంగా పనిచేస్తుంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) ఇప్పటికే ఎల్‌పీజీలో 20% వరకు డీఎంఈ కలపడానికి అనుమతి ఇస్తూ ప్రమాణాలను నోటిఫై చేసింది. సంప్రదాయ హైడ్రోకార్బన్ ఇంధనాలతో పోలిస్తే డీఎంఈ మండటం వల్ల వెలువడే ఉద్గారాలు చాలా తక్కువగా ఉంటాయి. ప్రస్తుతం అంతర్జాతీయంగా డీఎంఈ ఉత్పత్తిలో చైనా దాదాపు 90% వాటాను కలిగి ఉంది. అక్కడ బొగ్గు నుంచి రసాయనాల తయారీ పరిశ్రమ పెద్ద ఎత్తున విస్తరించడమే ఇందుకు కారణం.

### బ్యాంక్‌లకు లాభాల పంట..

### హెచ్‌డిఎఫ్‌సీ తుది డివిడెండ్ రూ.13




**న్యూఢిల్లీ:** ప్రయివేటు రంగంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, యెస్ బ్యాంక్‌లు మెరుగైన ఆర్థిక ఫలితాలను ప్రకటించాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం 2025-26 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో మొండి బాకీలకు కేటాయింపులు తగ్గించుకోవడం ద్వారా అధిక లాభాలను నమోదు చేశాయి. దిగ్గజ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ గడిచిన క్యూ4లో 9 శాతం వృద్ధితో రూ.19,221 కోట్ల నికర లాభాలు సాధించింది. నికర వడ్డీ ఆదాయం రూ.33,082 కోట్లుగా నమోదయ్యింది. మొండి బాకీల కోసం చేసే కేటాయింపులు 18 శాతం తగ్గడం మెరుగైన ఫలితాలకు దోహదం చేశాయి. ఈ సందర్భంగా ఇన్వెస్టర్లకు ప్రతి షేర్‌పై రూ.13 తుది డివిడెండ్ ను సిఫార్సు చేయగా ఈ ఏడాదికి మొత్తం డివిడెండ్ రూ.15.50కి చేరింది.

# యుద్ధ - వాణిజ్య చర్చలపైనే దృష్టి




ఇరాన్‌తో సంప్రదింపులకు తమ ప్రతినిధులు సోమవారం పాకిస్థాన్‌లో ఉంటారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. వాణిజ్య ఒప్పందం కోసం 3 రోజుల చర్చలకు అదేరోజున భారత ప్రతినిధులు అమెరికాలో ఉంటారు. ఈ రెండు సమావేశాల నుంచి వెలువడే సంకేతాలు భారత ఈక్విటీ మార్కెట్లకు దారిచూపుతాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఇరాన్-అమెరికాల మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం 22న ముగియనుంది. దేశీయంగా చూస్తే కార్పొరేట్ సంస్థల మార్చి త్రైమాసిక ఫలితాలనూ మదుపర్లు గమనిస్తారు. ముడి చమురు ధరలు, విదేశీ మదుపర్ల ధోరణీ కీలకమే. నిఫ్టీ-50 సూచీకి 24,000-23,800 పాయింట్ల వద్ద మద్దతు లభించొచ్చు. నిరోధం 24,700-24,800 పాయింట్ల వద్ద ఎదురు కావొచ్చని అంచనా. 23,800 కిందకు వస్తే మాత్రం 23,550-23,500 దిశగా సూచీ డీలాపడొచ్చన్నది సాంకేతిక నిపుణుల అంచనా. శనివారం వెలువడిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ ఫలితాల ప్రభావమూ ఉండొచ్చు. వివిధ రంగాలపై విశ్లేషకులు ఏమంటున్నారంటే.. వాహన షేర్లు రాణించొచ్చు. ముడిచమురు ధర అంతర్జాతీయంగా తగ్గడం కలిసి రావచ్చు. ప్రయాణికుల వాహన తయారీ సంస్థల కంటే ద్విచక్ర, వాణిజ్య వాహన కంపెనీలపై విశ్లేషకులు అధిక విశ్వాసంతో ఉన్నారు. స్వల్ప కాలంలో ఐటీ కంపెనీల షేర్లపై విశ్లేషకులు సానుకూలంగానే ఉన్నారు. కంపెనీల భవిష్యత్తు ఆదాయ అంచనాల ప్రభావం కొంత ఉండొచ్చు. హెచ్‌సీఎల్ టెక్, టాటా ఎలెక్సీ (మంగళవారం), టెక్ మహీంద్రా (బుధ), ఇన్ఫోసిస్ (గురు) ఫలితాల సందర్భంగా యాజమాన్య వ్యాఖ్యలను గమనించాలి. ఆరు వారాల నష్టాల అనంతరం ఎఫ్‌ఎమ్‌సీజీ కంపెనీల షేర్లు వరుసగా మూడో వారమూ లాభాలు కొనసాగించొచ్చు. ఈ రంగ సూచీ రాబోయే వారాల్లో 50,600-51,000 పాయింట్ల స్థాయిని పరీక్షించొచ్చు. టెలికాం షేర్లు స్వల్పకాలంలో సానుకూలంగా ఉండొచ్చు.. టారిఫ్ పెంపు, ప్రీమియమైజేషన్ కారణంగా సగటున ఒక్కో వినియోగదారుపై సగటు ఆదాయం (ఆర్పు) రాణిస్తుండడం ఇందుకు నేపథ్యం. వచ్చే 4-5 ఏళ్ల పాటు ఏటా ఆర్పు 10% పెరగొచ్చనేది అంచనా. చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్లు పెరగొచ్చు. ఇటీవల ముడిచమురు ధరలు తగ్గుతుండడం వల్ల, ఈ కంపెనీలపై ఒత్తిడి తగ్గనుంది. చెన్నై పెట్రోలియం కార్ప్ శుక్రవారం ఫలితాలను వెల్లడించనుంది. హర్మూజ్ జల సంధిలో రవాణా ప్రారంభమైతే, యంత్రపరికరాల కంపెనీల అధిక వ్యయాలు తగ్గే అవకాశం ఉంది. మార్చి త్రైమాసిక ఫలితాల నుంచీ ఈ రంగ షేర్లు సంకేతాలు అందుకోవచ్చు. సిమెంటు షేర్లు రాణించొచ్చు. ఏప్రిల్-జూన్‌లో గిరాకీ స్థిరంగా ఉంటుందన్న అంచనాలు ఇందుకు నేపథ్యం. అయితే 2026-27 మొత్తం మీద కంపెనీల నిర్వహణ మార్జిన్లు 150-200 బేసిస్ పాయింట్లు తగ్గొచ్చన్న అంచనాలున్నాయి. ఇంధన ధరలు పెరగడం దీనికి కారణం. లోహ కంపెనీల షేర్లు, ముఖ్యంగా గనుల కార్యకలాపాల్లో ఉన్న సంస్థలు సానుకూలంగా కదలాడొచ్చు. హర్మూజ్ పరిణామాలను సమీక్షించాల్సి ఉంది. సమీప కాలంలో ఈ రంగ సూచీ 13,500-14,000ను పరీక్షించొచ్చని అంచనా. ఔషధ కంపెనీల షేర్లు ఒక శ్రేణిలో చలించొచ్చు. త్రైమాసిక ఫలితాలు స్తబ్దుగా వెలువడవచ్చన్న అంచనాలున్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరిగితే, రక్షణాత్మక రంగమైన ఫార్మాపై మదుపర్ల దృష్టి పడొచ్చు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యెస్ బ్యాంక్ ఫలితాల ఆధారంగా నిఫ్టీ బ్యాంక్ కదలాడొచ్చు. యుద్ధం ముందు స్థాయి (60,529)కి ఈ సూచీ వెళ్లొచ్చన్న అంచనాలున్నాయి. 56,000- 55,800 తక్షణ మద్దతు స్థాయిగా ఉంది.

# రిఫండ్‌లు ప్రారంభించిన ట్రంప్ సర్కార్



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలు చెల్లుబాటు కావంటూ అక్కడి సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిన నేపథ్యంలో సుంకాల తిరిగి చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైంది. అమెరికా కస్టమ్స్ బోర్డర్ ప్రొటెక్షన్ ఇందుకోసం ఆన్‌లైన్ సిస్టమ్‌ను తీసుకొచ్చింది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8 గంటల నుంచి దిగుమతిదారులు, వారి బ్రోకర్లు క్లెయిమ్‌లను సబ్మిట్ చేయొచ్చు. అమెరికా చరిత్రలో ఇది అతిపెద్ద రిఫండ్ ప్రక్రియగా నిలవనుంది. గతేడాది ట్రంప్ వివిధ దేశాలపై ఎడాపెడా సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. అయితే, 1977 నాటి అత్యవసర అధికారాల చట్టం కింద ట్రంప్ ఈ సుంకాలను విధించడం రాజ్యాంగ విరుద్ధమని ఈ ఏడాది ఫిబ్రవరి 20న సుప్రీంకోర్టు 6-3 మెజారిటీతో తీర్పునిచ్చింది. పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కు మాత్రమే ఉంటుందని స్పష్టంచేసింది. సుంకాలు చెల్లుబాటు కాకపోవడంతో ఆ మొత్తం రిఫండ్ చేయాలని కోర్టు ఆదేశించింది. ?16,500కే మాతా వైష్ణోదేవి, మథుర, హరిద్వార్, రిషికేశ్ సందర్శనఈ సుంకాలను చెల్లించిన వ్యాపార సంస్థలు, దిగుమతిదారులు ఈ రిఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల అనంతరం 3.30 లక్షల మంది దిగుమతిదారులు దాదాపు 166 బిలియన్ డాలర్లను సుంకాల రూపంలో చెల్లించారు. ఇందులో 56,497 మంది దిగుమతిదారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారికి వడ్డీతో కలిపి సుమారు 127 బిలియన్ డాలర్లు ప్రస్తుతం వాపసు ఇవ్వడానికి ట్రంప్ సర్కారు సిద్ధమవుతోంది. క్లెయిమ్ ఆమోదం పొందిన తర్వాత సుమారు 60 నుంచి 90 రోజుల్లో డబ్బు తిరిగి రానుంది. సాంకేతిక సమస్యల వల్ల కొంత ఆలస్యం జరగొచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవల చెల్లించిన సుంకాలను ముందుగా వాపస్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే తొలుత చెల్లించిన వారికి ఆలస్యం కానుంది. దిగుమతిదారులు తాము పొందిన రిఫండ్‌ను వినియోగదారులకు పంచాల్సిన అవసరం లేదు. అయితే, ఫెడ్‌ఎక్స్ వంటి కొన్ని సంస్థలు మాత్రం తమ కస్టమర్లకు ఈ ప్రయోజనాన్ని బదిలీ చేస్తామని వెల్లడించడం గమనార్హం.

# ఆడందే ఆరెంజ్ క్యాప్ రేసులో ఉంటానా?

సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) విధ్వంసకర బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తన స్ట్రైక్‌రేట్‌పై వస్తున్న విమర్శలకు క్లాసెన్ గట్టిగానే బదులిచ్చాడు. తన పని బ్యాటింగ్ చేయడం మాత్రమేనని, స్ట్రైక్‌రేట్ ఇతర విషయాలు పెద్దగా పట్టించుకోనని తెలిపాడు. అయితే స్ట్రైక్‌రేట్ విషయంలో విమర్శలు వస్తున్నప్పటికీ ఐపీఎల్ 2026 సీజన్‌లో ఆరు మ్యాచ్‌ల్లో 283 పరుగులు సాధించిన క్లాసెన్ ఆరెంజ్ క్యాప్ రేసులో అగ్రస్థానంలో ఉండడం కొసమెరుపు. ఈ నేపథ్యంలోనే సీఎస్‌కేతో మ్యాచ్ అనంతరం క్లాసెన్ మాట్లాడాడు. 'నా పని బ్యాటింగ్ చేయడమే. ఆ బాధ్యతలు సక్రమంగా నిర్వ ర్తిస్తున్నా. అయితే ఈ సీజన్‌లో నా స్ట్రైక్‌రేట్ విషయంలో విమర్శలు వస్తున్న సంగతి నాకు తెలుసు. కానీ నా బ్యాటింగ్‌తో జట్టుకు ఎంత ఉపయోగపడుతున్నాననేదే నాకు ముఖ్యం. స్ట్రైక్‌రేట్‌పై చింత లేదు. ఎందుకంటే క్రీజులో కుదురుకుంటేనే పరుగుల వస్తాయి. అంతేకానీ కేవలం స్ట్రైక్‌రేట్‌పైనే దృష్టి సారిస్తే పరుగులు చేయడం సంగతి అటుంచితే జట్టుకు నష్టం చేకూరుతుంది. పరిస్థితులకు తగ్గట్లు ఆడుతానే తప్ప ప్రతీసారి బ్యాట్ నుంచి మెరుపులు రావాలంటే కష్టమే. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు బాధ్యతగా ఆడాలి. ఆ పనిని నేను సరిగ్గానే చేస్తున్నా. అయినా నేను ఆడందే ఆరెంజ్‌క్యాప్ రేసులో టాప్‌లో ఉంటానా? ఇక కేప్‌టౌన్‌లోని ఐ జిమ్‌లో కండ్లకు సంబంధించి నేను తీసుకున్న శిక్షణ ఒత్తిడిని దూరం చేసింది. కేవలం రోజు 10 నిమిషాల పాటు క్రమం తప్పకుండా శిక్షణ తీసుకోవడం చాలా ఉపయోగపడింది.' అని చెప్పుకొచ్చాడు. సీజన్‌లో




భాగంగా ఎస్‌ఆర్‌హెచ్ మూడో విజయాన్ని నమోదు చేసకుంది. శనివారం సీఎస్‌కేతో జరిగిన మ్యాచ్‌లో ఎస్‌ఆర్‌హెచ్ 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్‌ఆర్‌హెచ్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసింది. అభిషేక్, క్లాసెన్‌లు అర్ధసెంచరీలతో రాణించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 184 పరుగులకు పరిమితమైంది. మూడు విజయాలతో పట్టికలో నాలుగో స్థానానికి చేరిన ఎస్‌ఆర్‌హెచ్ తన తర్వాతి మ్యాచ్ ఏప్రిల్ 21న ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఆడనుంది.

# రూ. 32 కోట్లు అయినా.. దయచేసి మీరే కొనుక్కోండి'

లక్నో సూపర్ జెయింట్స్ యజమాని సంజీవ్ గోయెంకాకు ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది. పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్ సందర్భంగా ఆ జట్టు అభిమానులు గోయెంకాకు కృతజ్ఞతలు చెప్పిన తీరు వైరల్‌గా మారింది. కాగా ఐపీఎల్‌లో 2022లో చేరిన లక్నో జట్టు కేఎల్ రాహుల్ సారథ్యంలో ప్లే ఆఫ్స్ చేరింది. అయితే, సంజీవ్ గోయెంకా వైఖరితో విసిగిపోయిన కేఎల్ రాహుల్ 2025 వేలానికి ముందు లక్నోను వీడాడు. గౌరవం లేని చోట తాను ఉండలేనని వెళ్లిపోయాడు. ఈ క్రమంలో మెగా వేలంలో రూ. 27 కోట్ల భారీ ధరకు లక్నో టీమిండియా మరో స్టార్ రిషభ్ పంత్‌ను కొనుగోలు చేసింది. మరోవైపు.. 2024లో తమ జట్టుకు టైటిల్ అందించిన శ్రేయస్ అయ్యర్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ వదిలేసింది. ఈ క్రమంలో అయ్యర్ కోసం కూడా ఫ్రాంఛైజీలు ఎగబడగా.. పంజాబ్ రూ. 26.75 కోట్లకు సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో పంత్, శ్రేయస్ ఖరీదైన ఆటగాళ్లుగా నిలవగా.. ఇద్దరికీ తమ ఫ్రాంఛైజీలు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాయి. అయితే, శ్రేయస్ ఇటు కెప్టెన్‌గా.. అటు బ్యాటర్‌గా సూపర్ హిట్ అయ్యాడు. గతేడాది 604 పరుగులు చేసిన ఈ ముంబైకర్ జట్టును ఫైనల్‌కు చేర్చాడు. మరోవైపు.. పంత్ మాత్రం దారుణంగా విఫలమై విమర్శలు మూటగట్టుకున్నాడు. గతేడాది కేవలం 269 పరుగులు చేసిన పంత్.. కెప్టెన్‌గానూ ఫెయిలై జట్టును ఏడోస్థానంలో నిలిపాడు. ఇక తాజాగా ఐపీఎల్-2026లోనూ పంజాబ్ జైత్రయాత్ర కొనసాగిస్తుండగా.. లక్నో వరుస వైఫల్యాలతో సతమతమవుతూ ఉంది. ముల్లన్‌పూర్‌లో ఆదివారం ఇరుజట్లు తలపడగా..



పంజాబ్ లక్నోను 54 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఈ క్రమంలో స్టాండ్స్‌లో ఉన్న సంజీవ్ గోయెంకాకు పంజాబ్ అభిమాని దిమ్మతిరిగేలా కౌంటర్ ఇచ్చాడు.

రూ. 32 కోట్లు అయినా.. దయచేసి మీరే కొనుక్కోండి

"గోయెంకా సాబ్! పంత్‌ను మీ జట్టులోకి తీసుకున్నందు వేలవేల దండాలు భాయ్.. అతడు పంజాబ్ కెప్టెన్‌గా రానందుకు మాకెంతో సంతోషంగా ఉంది. ఒకవేళ తదుపరి వేలంలో రూ. 32 కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చినా దయచేసి పంత్‌ను మీతోనే ఉంచుకోండి" అని సదరు అభిమాని గట్టిగా అరిచాడు. అయితే, ఇందుకు గోయెంకా మాత్రం థాంక్యూ అన్నట్లుగా నవ్వుతూ అభివాదం చేశారు.

## స్పోర్ట్స్

# న్యూజిలాండ్‌కు షాకిచ్చిన బంగ్లాదేశ్




న్యూజిలాండ్‌తో తొలి వన్డేలో ఎదురైన ఓటమికి బంగ్లాదేశ్ బదులు తీర్చుకుంది. సోమవారం ఢాకా వేదికగా జరిగిన రెండో వన్డేలో కివీస్‌పై 6 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను బంగ్లా జట్టు 1-1తో సమం చేసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 48.4 ఓవర్లలో 198 పరుగులకు ఆలౌటైంది. కివీస్ బ్యాటర్లలో నిక్ కెల్లీ (102 బంతుల్లో 83 పరుగులు, 14 ఫోర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా కెల్లీ మాత్రం ఒంటరిపోరాటం చేశాడు. మిగితా బ్యాటర్ల నుంచి అతడి సహకారం లభించలేదు. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ స్పీడ్ స్టార్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. రాణా 5 వికెట్లు పడగొట్టి న్యూజిలాండ్ వెన్ను విరిచాడు. అతడితో పాటు షోర్‌ఫుల్ ఇస్లాం రెండు.. రిషాద్, టాస్కిన్ అహ్మద్, సౌమ్య సర్కార్ తలా వికెట్ సాధించారు.

**తాంజిద్ మెరుపులు**

అనంతరం 199 పరుగుల లక్ష్యాన్ని బంగ్లాదేశ్ 35.3 ఓవర్లలో కేవలం నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేధించింది. బంగ్లా బ్యాటర్లలో ఓపెనర్ తాంజిద్ హసన్ (58 బంతుల్లో, 76 పరుగులు, 10 ఫోర్లు, 4 సిక్సర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతడితో నజ్ముల్ హొస్సేన్ శాంటో(50) హాఫ్ సెంచరీతో రాణించాడు. కివీస్ బౌలర్లలో జేడెన్ లెనాక్స్ రెండు వికెట్లు పడగొట్టగా.. స్మిత్, ఓ రూర్క్ తలా వికెట్ సాధించారు. ఇక ఇరు జట్ల మధ్య నిర్ణయాత్మకమైన మూడో వన్డే ఏప్రిల్ 23న ఛటోగ్రామ్‌లో జరగనుంది.




## దెయ్యాలు వర్సెస్ పిచ్చివాళ్లు.. ఇంట్రెస్టింగ్‌గా సేవ్ ది టైగర్స్ డైరెక్టర్ ‘ఓం శాంతి డిస్కో శాంతి’ మోషన్ పోస్టర్

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని డైరెక్టర్ మహి వి రాఘవ్. యాత్ర, ఆనందో బ్రహ్మ లాంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ డైరెక్టర్ సేవ్ ది టైగర్స్ సిరీస్‌తో మూవీ లవర్స్ ను ఫుల్ ఎంటర్‌టైన్ చేశాడు. తాజాగా హార్రర్ కామెడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మహి వి రాఘవ్ డైరెక్ట్ చేస్తున్న చిత్రం ఓం శాంతి డిస్కో శాంతి. క్యాప్షన్‌తో వస్తోంది. ఇప్పటివరకు దెయ్యాలు మనుషులను భయపెట్టాయి.. కానీ ఆ దెయ్యాలకే భయం పుట్టించే వాళ్లు ఎదురైతే..? అసలు భయం అంటే తెలియని పిచ్చివాళ్లు ఈ దెయ్యాల ముందుకొస్తే ఎలా ఉంటుంది. దెయ్యాలు వర్సెస్ పిచ్చివాళ్ల మధ్య జరిగే ఎలిమెంట్స్‌తో సాగే ఫన్ ఎంటర్‌టైనర్‌గా సినిమా ఉండబోతున్నట్టు మోషన్ పోస్టర్‌తో హింట్ ఇచ్చేశాడు. త్రీ ఆటమ్ లీవ్స్ షో రన్నర్ బ్యానర్‌పై శివ మేక, సాహితి చింతల పూడి నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహి వి రాఘవ్ కథ, స్క్రీన్ ప్లే కూడా అందిస్తున్నాడు. కృష్ణకుమార్ సంగీతం సమకూరుస్తున్నాడు. రోహిణి, ముక్కు అవినాష్, షకలక శంకర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీని సెప్టెంబర్‌లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఇంతకీ దెయ్యాలు పిచ్చివాళ్లను భయపెట్టగలవా..? లేక పిచ్చివాళ్లే తిరగబడి దెయ్యాల్ని భయపెడతారా..? అనే సన్నివేశాలతో ఊహించని ట్విస్టులతో సాగనున్న సాగనున్నట్టు మేకర్స్ హింట్ ఇస్తున్నారు.

## పెద్ది’ కష్టం.. 5 నిమిషాల సీన్‌కు 3నెలల సమయం



రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా ‘పెద్ది’.. దర్శకుడు బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న ఈ చిత్రం జూన్‌లో విడుదల కానుంది. ఈ మూవీ కోసం పనిచేసిన ఫ్రేమ్ ఎక్స్ వీఎఫ్ఎక్స్ సంస్థ అధినేత నిలేష్ పలు వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఇంగ్లీష్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన మూవీ వీఎఫ్ఎక్స్ పనిగురించి మాట్లాడారు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ మూవీని నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీత స్వరకర్త. పెద్ది సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్‌కు సంబంధించి ఫ్రేమ్ ఎక్స్ అనే సంస్థ పనిచేస్తుంది. మూవీలోని కొన్ని సీన్స్ గురించి ఆ సంస్థ అధినేత నిలేష్ పలు వ్యాఖ్యలు చేశారు. పెద్ది సినిమాలోని 5 నిమిషాల రెజ్లింగ్ సీన్ వీఎఫ్ఎక్స్ కోసం చాలా ఎక్కువ సమయం పడిందని ఆయన అన్నారు. ఈ సీన్ పూర్తి చేసేందుకు సుమారు 3నెలల సమయం పడినట్లు ఆయన గుర్తుచేసుకున్నారు. వీఎఫ్ఎక్స్ పని ఫ్రేమ్ వారీగా ఉంటుందని, ఒక నిమిషానికి 1440 ఫ్రేమ్‌లు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. అందువల్ల, ప్రతి ఫ్రేమ్‌లో చేసిన మెరుగుదల పరిధిని బట్టి పని ఖర్చు మారుతుంది” అని ఆయన చెప్పారు. పెద్ది గురించి నిలేష్ ఇచ్చిన అప్‌డేట్ అభిమానులను ఖచ్చితంగా సంతోషపరుస్తుంది. ఎందుకంటే ఎలాంటి రాజీ లేకుండా ప్రేక్షకులకు సాధ్యమైనంత ఉత్తమమైన అనుభూతిని అందించాలనే లక్ష్యంతో చిత్ర బృందం విఎఫ్ఎక్స్ కోసం తగినంత సమయాన్ని కేటాయిస్తోంది. పెద్ది మూవీలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. శివరాజ్ కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ, బొమన్ ఇరానీ కీలక పాత్రలలో కనిపించనున్నారు.

## యూత్‌కి కనెక్ట్ అయ్యేలా ‘వాలా 2’ ట్రైలర్




రెండున్నర వారాల క్రితం మలయాళంలో రిలీజై సెన్సేషన్ సృష్టిస్తున్న సినిమా ‘వాలా 2’. స్కూల్ పిల్లల నేపథ్య కథతో కేవలం రూ.10 కోట్ల బడ్జెట్‌తో నిర్మించారు. కట్ చేస్తే ఏకంగా రూ.200 కోట్ల కలెక్షన్స్ సాధించి ప్రతి ఒక్కరూ అవాక్కయ్యేలా చేస్తోంది. ఇప్పుడీ చిత్రాన్ని తెలుగులోనూ ఈ శుక్రవారం(ఏప్రిల్ 24) రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే హీరో నాని చేతుల మీదుగా తెలుగు ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్ బట్టి చూస్తే నలుగురు స్టూడెంట్స్ జీవితాల్లో స్కూల్ లైఫ్ ఎలాంటి పాత్ర పోషించింది? చివరకు వాళ్లు ఏం తెలుసుకున్నారు? అనే విషయాల్ని కామెడీ, ఎమోషనల్‌గా చూపించినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ‘సంక్రాంతికి చిరంజీవితో ‘మన శంకర వరప్రసాద్’ తీసిన సాహు గారపాటి.. ‘వాలా 2’ నిర్మాతల్లో ఒకరు కావడం విశేషం. మలయాళంలో సంచలనాలు ?క్రియేట్ చేసిన ఈ చిత్రం.. తెలుగులో ఎలాంటి ఫలితం

## ‘పెద్ది’ కష్టం.. 5 నిమిషాల సీన్‌కు 3నెలల సమయం



రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా ‘పెద్ది’.. దర్శకుడు బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న ఈ చిత్రం జూన్‌లో విడుదల కానుంది. ఈ మూవీ కోసం పనిచేసిన ఫ్రేమ్ ఎక్స్ వీఎఫ్ఎక్స్ సంస్థ అధినేత నిలేష్ పలు వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఇంగ్లీష్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన మూవీ వీఎఫ్ఎక్స్ పనిగురించి మాట్లాడారు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ మూవీని నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీత స్వరకర్త. పెద్ది సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్‌కు సంబంధించి ఫ్రేమ్ ఎక్స్ అనే సంస్థ పనిచేస్తుంది. మూవీలోని కొన్ని సీన్స్ గురించి ఆ సంస్థ అధినేత నిలేష్ పలు వ్యాఖ్యలు చేశారు. పెద్ది సినిమాలోని 5 నిమిషాల రెజ్లింగ్ సీన్ వీఎఫ్ఎక్స్ కోసం చాలా ఎక్కువ సమయం పడిందని ఆయన అన్నారు. ఈ సీన్ పూర్తి చేసేందుకు సుమారు 3నెలల సమయం పడినట్లు ఆయన గుర్తుచేసుకున్నారు. వీఎఫ్ఎక్స్ పని ఫ్రేమ్ వారీగా ఉంటుందని, ఒక నిమిషానికి 1440 ఫ్రేమ్‌లు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. అందువల్ల, ప్రతి ఫ్రేమ్‌లో చేసిన మెరుగుదల పరిధిని బట్టి పని ఖర్చు మారుతుంది” అని ఆయన చెప్పారు. పెద్ది గురించి నిలేష్ ఇచ్చిన అప్‌డేట్ అభిమానులను ఖచ్చితంగా సంతోషపరుస్తుంది. ఎందుకంటే ఎలాంటి రాజీ లేకుండా ప్రేక్షకులకు సాధ్యమైనంత ఉత్తమమైన అనుభూతిని అందించాలనే లక్ష్యంతో చిత్ర బృందం విఎఫ్ఎక్స్ (ఎఫీల) కోసం తగినంత సమయాన్ని కేటాయిస్తోంది. పెద్ది మూవీలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. శివరాజ్ కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ, బొమన్ ఇరానీ కీలక పాత్రలలో కనిపించనున్నారు.

## మరోసారి తల్లి కాబోతున్న దీపిక.. ‘రాకా’ కోసం కీలక నిర్ణయం!



బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె రెండోసారి తల్లి కాబోతున్న సంగతి తెలిసిందే. ఈ శుభవార్తని ఆదివారం అభిమానులతో పంచుకుంది దీపిక. దీంతో అందరూ రణ్‌వీర్, దీపిక దంపతులకు శుభాకాంక్షలు చెప్పారు. అదే సమయంలో ఆమె కొత్త సినిమాలపై రకరకాల పుకార్లను కూడా పుట్టించారు. దీపిక ఇక ఏ సినిమా షూటింగ్‌లో పాల్గొనదని.. పూర్తిగా రెస్ట్ తీసుకుంటుందనే వార్తలు వినిపించాయి. కానీ అందులో ఎలాంటి నిజం లేనట్లు తెలుస్తోంది. ఒప్పుకున్న సినిమాలను పూర్తి చేసిన తర్వాతే ఆమె విశ్రాంతి తీసుకోనున్నారట.

**రాకా కోసం యాక్షన్**

దీపికా ఒప్పుకున్న సినిమా రాకా ఒక్కటి. అల్లు అర్జున్–అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రమిది. సన్ పిక్చర్స్ ఏకంగా రూ.800 కోట్ల బడ్జెట్లో నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ఇంకా సగం కూడా పూర్తికాలేదు. ఇందులో దీపికా పదుకొనే కీలక పాత్ర పోషిస్తుంది. ఆమె పాత్రకు యాక్షన్ సీన్స్ కూడా ఉన్నట్లు సమాచారం. గర్భం దాల్చినప్పటికీ.. యాక్షన్ సీన్స్ చేయడానికి దీపికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. నిపుణులైన వైద్య బృందం పర్యవేక్షణలో, అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఈ షూటింగ్ పూర్తి చేయాలని దీపిక నిర్ణయం తీసుకుందట. ఈ విషయం దర్శకుడు అట్లీకి కూడా చెప్పడంతో.. వీలైనంత తొందరగా దీపికకు సంబంధించిన సన్నివేశాల షూటింగ్‌ని పూర్తి చేయాలని ఆయన భావిస్తున్నాడట.

**‘కింగ్’కోసం కూడా..**

దీపికా ఒప్పుకున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ ‘కింగ్’. షారుఖ్ ఖాన్ హీరోగా నటిస్తున్న ఈ మూవీ షూటింగ్ కూడా ఇంకా పూర్తికాలేదు. ఇందులో కూడా దీపిక పదుకొణె పాత్రకు యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయట. వాటిని కూడా ఆమె ప్రెగ్నెంట్ గా ఉంటూనే పూర్తి చేయాల్సి ఉంది. తనవల్ల షూటింగ్‌కి అంతరాయం కావొద్దనే దీపికా ఈ నిర్ణయం తీసుకుందట. ‘పఠాన్’లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత షారుక్‌ఖాన్ – సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం ఈ ఏడాది డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ఆసక్తికరంగా ‘చిరంజీవి’ మూవీ గ్లింప్స్



తెలుగులో ప్రయోగాత్మక సినిమాలు అప్పుడప్పుడు వస్తుంటాయి. ఇప్పుడు కూడా ‘చిరంజీవి’ పేరుతో ఓ సినిమా తీశారు. ఇందులో డెక్స్ట్రోకార్డియా అనే వ్యాధి.. హీరోకు ఉంటుంది. అంటే ఎడమ వైపు ఉండాల్సిన గుండె.. కుడివైపు ఉంటుందనమాట. దీని వల్ల అప్పుడప్పుడు శరీరంలోని ఆక్సిజన్ లెవల్స్ హెచ్చుతగ్గులు అవుతుంటాయి. అలా జరిగినప్పుడల్లా బాడీ నీలం రంగులోకి మారిపోతుంటుంది. ఈ మేరకు తాజాగా గ్లింప్స్ రిలీజ్ చేశారు. అయితే హీరోకి ఆక్సిజన్ సరిపోక స్పృహ తప్పి పడిపోయినప్పుడు హీరోయిన్ ఇచ్చి ముద్దుపెట్టి ఆక్సిజన్ అందించడం మాత్రం కాస్త సినిమాటిక్‌గా అనిపించింది. చివరలో మళ్లీ హీరోకి కుడివైపు కాదు ఎడమవైపే గుండె ఉంది అన్నట్లు చిన్న సస్పెన్స్ పెట్టడం ఆసక్తికరంగా అనిపించింది. గ్లింప్స్ అయితే బాగానే ఉంది గానీ పూర్తి మూవీ ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి. హీరోహీరోయిన్, దర్శకుడు, నిర్మాత అందరూ కొత్తవాళ్లే కావడం విశేషం.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com